ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -213 | పేజీలు - 12 | వెల - 03/- | మంగళవారం 11 నవంబర్ 2025


# ఢిల్లీలో భారీ పేలుళ్లు

## 9 మంది మృతి..

## 20 మందికి గాయాలు

### మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ చేసిన కారులో పేలుడు






- బ్లాస్టింగ్ ధాటికి ఛిద్రమైన శరీరాలు
- పలు వాహనాలకు అంటుకున్న మంటలు
- ఆ ప్రాంతంలో భీతావహ దృశ్యాలు
- ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఢిల్లీ సహా మెట్రోనగరాల్లో హై అలర్ట్
- ఎర్రకోట, చాందినీ చౌక్ దారులు మూసివేత : సీపీ

మిగతా 2లో

న్యూఢిల్లీ **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. ఎర్రకోట సమీపంలో పార్క్ చేసిన రెండు కార్లలో వరుస పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 9 మంది మృతి చెందారు. గాయపడిన 20 మందిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యవర్గాలు తెలిపాయి. పేలుడు ధాటికి పలువురి శరీరాలు ఛిద్రమయ్యాయి. దీంతో ఆ ప్రాంతంలో భీతావహ దృశ్యాలు అక్కడివారిని కలిచివేశాయి. మరోపక్క మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ సహా మెట్రో న గరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. ఎర్రకోట చాందినీ చౌక్‌దారులను మూసివేసినట్టు సీపీ వెల్లడించారు. ఢిల్లీ మెట్రోస్టేషన్ గేట్ నెంబర్-1 వద్ద వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. సాయంత్రం 6.52 గంటల సమయంలో అక్కడి రెండు కార్లలో అమర్చిన పేలుడు పదార్థాలు భారీ శబ్దాలతో పేలాయి. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉలిక్కిపడింది. మిగతాది 2లో...





# ఎమ్మెల్యేల పెత్తనం పెరిగిపోతోంది

- వారు చెబితేనే పనులవుతున్నాయి: పవన్ కల్యాణ్
- సీఎం జోక్యం చేసుకుని హెచ్చరించాలి
- క్యాబినెట్ భేటీలో డిప్యూటీ సీఎం సూచన
- కూటమి ఎమ్మెల్యేలు ఎవరు తప్పుచేసినా ఇన్‌చార్జి మంత్రులు బాధ్యత తీసుకోవాలి
- వారి తప్పులు సరిదిద్దే ప్రయత్నం చేయండి
- వినకుంటే నా దృష్టికి తీసుకురండి: సీఎం
- ఎర్రచందనంపై క్షేత్రస్థాయికి వెళ్లి పవన్ బాగా చేస్తున్నారని ప్రశంస

2లో

# రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

## క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం

- కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం
- విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం
- పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి





అమరావతి, **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, మిగతాది 2లో...

### తిరుమల పరకామణి చోరీ కేసు

# దర్యాప్తు ముమ్మరం చేసిన సిఐడి



తిరుమల, **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)::** తిరుమల పరకామణి చోరీ కేసులో అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే సిసి టివి పుటేజీని పరిశీలించింది. మిగతాది 2లో...

# దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు


- తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో అసత్యాలు
- చంద్రబాబు, లోకేశ్ తీరు దారుణమన్న అంబటి




అమరావతి **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, మాజీమతం÷-రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక నిదర్శనాలున్నాయి.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న మిగతాది 2లో...

# ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత

- అస్వస్థతతో హైదరాబాద్‌లో హఠాన్మరణం
- రచయితలు, కవులు, సాహితీవేత్తల దిగ్భ్రాంతి
- ప్రధాని మోడీ, సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురి సంతాపం




హైదరాబాద్ **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన కవి, 'జయజయహే తెలంగాణ%ౌ%' అంటూ రాష్ట్ర గీతాన్ని అందించిన ప్రముఖ రచయిత అందెశ్రీ (64) ఇకలేరు.

2లో

# నేడు జూబ్లీ బైపోల్

- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, డ్రోన్లతో నిఘా
- ఈవీఎంలతో పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న సిబ్బంది

హైదరాబాద్ **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ మంగళవారం జరగనుంది. అందుకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. 25 రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం ఆదివారం సాయంత్రంతో ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీ



# ఢిల్లీలో భారీ పేలుళ్లు

(మొదటి పేజి తరువాయి)

ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే మంటలు ఎగిసిపడ్డాయి. ఆ పక్కనే ఉన్న అనేక వాహనాలు మంటలధాటికి తునాతునకలయ్యాయి. పేలుళ్లతో ఘటనాస్థలిలో ఉన్న ప్రజలు తమ ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులతో పాటు అగ్నిమాపక దళాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. ఏడు ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. దీంతో ఆఘమేఘాలపై మరిన్ని అగ్నిమాపక వాహనాలను తెప్పించారు. పేలుళ్లపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. ఘటనాస్థలికి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి దర్యాప్తును ముమ్మరం చేశాయి.

**క్షతగాత్రులకు వైద్యసేవలు**

పేలుళ్లలో గాయపడిన క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు.

**ఢిల్లీలో హైఅలర్ట్**

ఢిల్లీ మెట్రోస్టేషన్ వద్ద భీతావహ పరిస్థితిని చూస్తే ఇది పకడ్బందీగా జరిగిన దాడిలా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పరిస్థితి గందరగోళంగా మారటంతో.. ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. కార్లు, ఆటోలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. సమీపంలోని షాపులు, భవనాలు ధ్వంసం అయ్యాయి. అయితే ప్రతి సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు. అందువల్ల ప్రమాదం తీవ్రత, ప్రాణ నష్టం కాస్త తగ్గిందని తెలుస్తోంది.

**హైదరాబాద్‌లో హైఅలర్ట్**

ఢిల్లీ పేలుళ్ల ఘటనతో హైదరాబాద్‌తో సహా పలు నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. దీంతో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమై పాతబస్తీలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని అన్ని మతపరమైన ప్రదేశాలు, సరిహద్దు ప్రాంతాల్లోనూ భద్రత పెంచాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఆ రాష్ట్ర డీజీపీ తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో గస్తీ, తనిఖీలు పెంచాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ఫరీదాబాద్‌లో పేలుడు తయారీ పదార్థాలు స్వాధీనం

తాజాగా ఢిల్లీ సమీపంలోని ఫరీదాబాద్‌లో దాదాపు మూడు వేల కిలోల పేలుడు తయారీ పదార్థాలను జమ్మూకాశ్మీర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరుపుతున్న ముగ్గురు వైద్యులను అరెస్టు చేశారు. అటు గుజరాత్‌లో ముగ్గురు ఐఎస్ సానుభూతిపరులు అరెస్టైన వేళ ఈ పేలుళ్లు జరగటంతో అనుమానాలు బలపడుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

**క్షతగాత్రులకు అమిత్‌షా పరామర్శ**

క్షతగాత్రులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా పరామర్శించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ గేట్‌కు సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్‌లో ఉన్న లోక్‌నాయక్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న అమిత్ షా క్షతగాత్రులను పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్సను పరిశీలించారు.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత

(మొదటి పేజి తరువాయి)

నిద్ర నుంచి లేవకుండానే సోమవారం ఉదయం ఆయన శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. హైదరాబాద్ లాలాగూడలోని వినోభానగర్‌లోని ఇంట్లో భార్య మల్లమ్మ నిద్ర లేపే సమయానికే ఆయన అచేతనంగా ఉన్నారు. దాంతో కుటుంబ సభ్యులు అందెశ్రీని ఉదయం 5 గంటల సమయంలో సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. దాంతో లాలాగూడతోపాటు యావత్ తెలంగాణ సమాజంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందెశ్రీ భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు ఉదయం 9:30 గంటల సమయంలో ఇంటికి తీసుకొచ్చి 20 నిమిషాలపాటు ఉంచారు. ఇరుకైన ఇల్లు, వీధి కూడా అత్యంత ఇరుకుగా ఉండటంతో ఆయన భౌతికకాయాన్ని లాలాపేట్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియానికి తరలించారు. సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మృతదేహాన్ని ఉంచారు.ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తదితరులు అందెశ్రీ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన, కె.ఆనందాచారి%ొ% అందెశ్రీ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అందెశ్రీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ మేరకు మంగళవారం మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో అంత్యక్రియలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పలువురు మంత్రులు అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. పలువురు రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, అభిమానులు, స్థానికులు, బంధుమిత్రులు అందెశ్రీ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వివిధ రంగాలకు చెందిన పలువురు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## మీడియా రిలేషన్స్ పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కొలుసు పార్ధసారధి.

**-2026-2027 రెండేళ్ళ కాలానికి అక్రిడిటేషన్లు జారీ**

**-మీడియా సంస్థల నుండి ధరఖాస్తులు ఆహ్వానం.**



**అమరావతి నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2026-2027 రెండేళ్ళ కాలపరిమతితో కూడిన అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి మీడియా రిలేషన్స్ పోర్టల్(వైబ్ సైట్)ను సోమవారం సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారధి లాంచనంగా ప్రారంభించారు. ఈమేరకు ఎపి సచివాలయం ప్రచార విభాగంలో జరిగిన మీడియా సమావేశంలో మీడియా రిలేషన్స్ వెబ్ సైట్ ను సమాచారశాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్ తోకలిసి ప్రారంభించారు.గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈనెల 30వ తేదీతో ముగియనున్న నేపధ్యంలో రానున్న 2026-2027 రెండేళ్ల కాలానికి నూతన అక్రిడిటేషన్లు జారీకి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోంది.రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అక్రిడిటేషన్లకై అర్హులైన మీడియా ప్రతినిధులు అందరూ ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవచ్చును.ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో కూడా ఈవైబ్ సైట్ ద్వారా తెల్సుకోవచ్చును.ఈపోర్టల్ లో ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం ప్రత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

## ఎమ్మెల్యేల పెత్తనం పెరిగిపోతోంది

### - పవన్ కల్యాణ్

**అమరావతి, నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** 'కూటమి ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలని పదే పదే చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. చాలా చోట్ల ఎమ్మెల్యేలు చెబితేనే పనులవుతున్నాయి. దీనిని సరిదిద్దుకోకపోతే మనం చెప్పే గవర్నెన్స్‌కు.. ప్రజాపాలనకు అర్థం మారిపోతుంది' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, పార్టీలతో సంబంధం లేకుండా.. కూటమి ఎమ్మెల్యేలను గట్టిగా హెచ్చరించాలని కోరారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై వాడీవేడి చర్చ జరిగినట్లు సమాచారం. రెవెన్యూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం సూచించినప్పుడు.. భూవివాదాల విషయంలో కొందరు ఎమ్మెల్యేలు వేలు పెడుతున్నారని పవన్ కల్యాణ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలందరినీ ముఖ్యమంత్రి గట్టిగా హెచ్చరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎర్రచందనం అక్రమ రవాణా, ఆక్రమణలు కూడా చాలా తీవ్రమైన అంశమని, ఆయన ఆక్రమణలను స్వయంగా వీడియో తీశానని, త్వరలోనే విడుదల చేస్తానని తెలిపారు. సీఎం మాట్లాడుతూ.. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే ఇన్‌చార్జి మంత్రులు బాధ్యత తీసుకుని చక్కదిద్దాలని సూచించారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే ఎజెండాగా వారు పనిచేయాలని కోరారు. అనంతపురంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో భిన్నంగా ముందుకెళ్లామని ఆర్థిక మంత్రి పయ్యావుల క్యాబినెట్ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్, ఆర్డీవోలు, ఇతర రెవెన్యూ అధికారులందరినీ కూర్చోబెట్టి 22ఏ లాంటి సుమారు 400 సమస్యలను పరిష్కరించామని ఆయన చెప్పగా.. ఇలాంటివాటిని ఆదర్శంగా తీసుకుని మంత్రులందరూ పనిచేయాలని సీఎం సూచించారు. ఎర్రచందనం విషయంలో క్షేత్రస్థాయిలో పర్యటించి పవన్ కల్యాణ్ బాగా చేస్తున్నారని అభినందించారు.

పేదలందరికీ ఇళ్లు కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సీఎం కోరారు. నివాస స్థలం లేని వారందరి జాబితా రూపొందించి అందరికీ ఇళ్ల స్థలాలు దక్కేలా చూడాలన్నారు. ఏడాదిలోగా నివాస స్థలం లేని వారికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలన్నారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్‌చార్జి మంత్రులు చొరవ చూపాలని సూచించారు.

విశాఖ భాగస్వామ్య సదస్సు ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియాలని చంద్రబాబు అన్నారు. 'రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఎంత కష్టపడుతున్నాం.. ఎన్ని ఉద్యోగాలు వస్తాయనేది హైస్కూల్ స్థాయి పిల్లలకూ తెలియాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. యువత భవిష్యత్‌కు మనమేం చేస్తున్నామో వారికి తెలియాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు.

జనసేన కార్యాలయాలకు ప్రభుత్వ స్థలాలివ్వాలని మంత్రి కందుల దుర్గేశ్ కోరగా.. అది పాలసీ మేటర్ అని ఆ పార్టీకే చెందిన మరో మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సీఎం స్పందిస్తూ.. పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవలసిందేనన్నారు. సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్నా.. అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు కట్టేందుకు తనకు 45 ఏళ్లు పట్టిందని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ వాళ్లను అభినందించాలన్నారు. అన్ని జిల్లాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

మొంథా తుఫాన్ సమయంలో బాగా పనిచేశారని మంత్రులను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి.. బాధితులకు తక్షణ సాయం అందేలా చూశారని.. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయ చర్యలు వేగంగా అందాయని తెలిపారు. ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తూ.. టెక్నాలజీ సాయంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగామన్నారు. మంత్రులు, అధికారులు టీమ్ స్పిరిట్‌తో పనిచేస్తే ఇటువంటి మంచి ఫలితాలే వస్తాయని చెప్పారు. జిల్లాస్థాయిలో సమీక్ష సమావేశాలు కచ్చితంగా నిర్వహించాలని ఇన్‌చార్జి మంత్రులకు స్పష్టంచేశారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్ నిర్వహించాలని.. ప్రతి మంత్రీ నెలకోసారి పార్టీ కార్యాలయానికి రావాలని సీఎం సూచించారు.

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

(మొదటి పేజి తరువాయి)

క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారు తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది.ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు.అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20-30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## నేడు జూబ్లీ బైపోల్

(మొదటి పేజి తరువాయి)

ఇందుకోసం ఎన్నికల సంఘం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు.ఈవీఎంలు, ఎన్నిక మెటీరియల్ తీసుకుని ఎన్నికల సిబ్బంది సోమవారం సాయంత్రం పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఉప ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ మరింత అప్రమత్తమైంది. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలతో నిఘా పెట్టారు. డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేయనున్నారు. పోలింగ్ ఏజెంట్‌కు, సిబ్బందికి ప్రత్యేక పాస్‌ను కేటాయించారు. పోలింగ్ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని వైన్స్, పబ్బులు మూసేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లకు, కాలేజీలకు, కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

పోలింగ్ సందర్భంగా ఎలాంటి అంవాఛనీయ ఘటనలూ జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. 2060 మంది ఎన్నికల సిబ్బందితోపాటు 2000మంది పోలీస్ సిబ్బందితో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే 144 సెక్షన్ ఆంక్షలు విధించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో 139 సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. నేడు పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు.

## తిరుమల పరకామణి చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన సిఐడి

(మొదటి పేజి తరువాయి)

తాజాగా తిరుపతి పద్మావతి అతిథి గృహంలో అధికారుల విచారణ కొనసాగుతోంది. గతంలో తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పని చేసిన పోలీసులు ఎస్సై లక్ష్మీరెడ్డి, సీఐ జగన్‌మోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తితిదే వీజీవోగా పనిచేసిన గిరిధర్ కూడా విచారణకు వచ్చారు. తిరుమల పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి ఓ మఠం తరఫున పనిచేసేవాడు. ఏళ్లతరబడి గుమస్తాగా ఉంటూ.. విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలాకాలంగా విదేశీ కరెన్సీని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైకాపా హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ.. అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆరోజు అతడు 900 డాలర్లు అపహరించగా, అప్పట్లో వాటి విలువ రూ.72 వేలుగా తేల్చారు. అసలు దొరికింది 112 నోట్లని, రికార్డుల్లో తొమ్మిది నోట్లే చూపించారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా చాలాకాలంగా పరకామణిలో చేతివాటం చూపించి కాజేసిన సొమ్ముతో రవికుమార్ రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపణలున్నాయి. ఇది తెలుసుకున్న వైకాపాలోని కొందరు పెద్దలు లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేయించి, అతడి ఆస్తులను కొట్టేసినట్లు చెబుతున్నారు.

## దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

(మొదటి పేజి తరువాయి)

చంద్రబాబును ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు.చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్ధ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు.టిటిడిని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు.నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి.సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷-గ్గ్÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్థసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టా÷-గ్గ్÷ట్ చేశారు.2014-19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు,లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
మంగళవారం 11 నవంబర్ 2025

## నవంబర్-14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తాం

**:-సి.వి.కృష్ణారెడ్డి (పాములపాడు గ్రంథాలయ అధికారి)**



**పాములపాడు నవంబర్-10 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులోని, శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబరు-14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ 14వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు- బాలల దినోత్సవం, 15వ తేదీ పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందన్నారు. 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, 17, 18 తేదీలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహిస్తామని, 19వ తేదీ స్వర్గీయ భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేదీన ముగింపు వేడుకలలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమాలలో మండల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అమరులైన అటవీ అధికారులకు ఘన నివాళి



**బండి ఆత్మకూరు, నవంబర్ 11,( రిపబ్లిక్ న్యూస్):-** అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా అమరులైన అటవీ అధికారులను స్మరించుకోవడం కోసం నవంబర్ 11న దేశవ్యాప్తంగా అటవీ అధికారుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం బండి ఆత్మకూరు అటవీ కార్యాలయంలో అటవీ అధికారులు అటవీ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సెక్షన్ ఆఫీసర్లు కాశీం నాయక్, నాగరాజు ఎఫ్ఎస్ఓ రమణ, ఎఫ్బిఓలు హైమావతి, రాజేష్ ప్రసన్నలు ఇతర అటవీ సిబ్బందితో కలిసి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన అటవీ అధికారులను స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

**మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రామకృష్ణ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)**
ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని మంత్రి నారా లోకేష్‌ను ఏఐటీయూసీ అనుబంధ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రామకృష్ణ కోరారు. శనివారం జిల్లాకు వచ్చిన నారా లోకేష్‌కు రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రద్దుతో నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వం, కార్మికశాఖ ద్వారా అందే ప్రయోజనాలకు దూరమయ్యారని తెలిపారు. గతంలో సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులకు ప్రమాద బీమా, ఆర్థిక సాయం వంటి ప్రయోజనాలు అందేవని నారా లోకేష్‌కు వివరించారు. ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బోర్డును పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని రామకృష్ణ కోరారు. అలాగే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట మేరకు సంక్షేమ బోర్డుకు కోటి రూపాయలు జమ చేయాలని ఆయన మంత్రిని అభ్యర్థించారు.

## నిబద్ధతతో పనిచేసి పోలీసు శాఖకు మంచిపేరు తీసుకొనిరావాలి

**హెూంగార్డుగా నియామకపత్రాలను అందించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్**



**నంద్యాల క్రైం, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ఆళ్లగడ్డ యూనిట్ ఖజాపీర్ మరియు నంద్యాల యూనిట్ లలో జాఫర్ వలి హెూంగార్డ్ గా విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్ లో చికిత్స పొందుతు మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నుండి వారికి రావసిన బెన్ఫిట్స్ అందించడం జరిగింది. అనంతరం సోమవారం ఖజాపీర్ భార్య జహీర్ బీకి జాఫర్ వలి భార్య తయాబా బేగంకి హెూంగార్డ్ గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ చేతుల మీదుగా నంద్యాల జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం నందు హెూంగార్డ్ గా నియమించిన ధృవపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధినిర్వహణలో అలసత్వం వహించకుండా నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ శాఖకు మీ యూనిట్ కి మంచి పేరు తీసుకురావాలని, మీకు ఏ సహాయం కావాలన్నా పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ -ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 99 ఫిర్యాదులు స్వీకరణ**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు.
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి వ్యక్తిగతంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 99 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని, చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.
బయోమెడికల్ కోర్సు పూర్తి చేసిన అనంతపురం జిల్లాకు చెందిన నరసింహులు, కర్నూలు సి. క్యాంపుకు చెందిన రాఘవరెడ్డి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ?1 లక్ష మోసం చేశాడని ఫిర్యాదు చేశారు.
కర్నూలు లక్ష్మీనగర్‌కు చెందిన సాధిక్ ు వీసా ఇప్పిస్తానని చెప్పి ?30,000 మోసం చేసిన నవీన్ కుమార్‌పై ఫిర్యాదు. ప్రియాంక, దీలిప్, శ్రీకాంత్, వేణుల పై సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయల మోసాల ఆరోపణలు.
కర్నూలు సి. క్యాంపుకు చెందిన లక్ష్మీ ు లక్కీ గోల్డ్ స్కీమ్ పేరుతో నెలకు ?2,500 చెల్లించినా డబ్బు, బంగారం రాలేదని ఫిర్యాదు.
కర్నూలు నరసమ్మ కుమార్తె ధనలక్ష్మీ తన ఇంటిని ఆక్రమించి బయటికి పంపిందని విన్నవించారు.
కర్నూలు పెద్దఅయ్యమ్మ అద్దె చెల్లించని అద్దెకారిణిపై ఫిర్యాదు.
ఆదోని మల్లికార్జున టిప్పర్ వాహనం దొంగతనం జరిగినట్లు తెలిపి న్యాయం కోరారు.
ఈ సందర్భంగా ఎస్పీ "ప్రతీ ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణ తక్షణమే ప్రారంభించాలి

**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నాలుగేళ్లుగా నిరీక్షణలో 6,100 మంది యువత - ఏఐవైఎఫ్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)**
అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు, 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకు శిక్షణ తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈ. శ్రీరాములు, కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ,2022 నవంబరులో రాష్ట్ర పోలీస్ శాఖ 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, పరీక్షలు, ఫిజికల్, మెయిన్స్, మెడికల్ ప్రక్రియలు పూర్తిచేసినప్పటికీ ఇప్పటివరకు శిక్షణ ప్రారంభించకపోవడం బాధాకరం" అన్నారు. నాలుగేళ్లుగా నిరీక్షణలో ఉన్న అభ్యర్థులు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆలస్యం యువతలో నిరుత్సాహం, కుటుంబాల్లో ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ప్రారంభించడంతో పాటు పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు బి. నాగరాజు, నగర నాయకులు చంటి ఉషన్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించినవారు సైతం వైద్య విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు

**కేడావరిక్ ఓత్ కార్యక్రమంలో అదనపు వైద్య విద్యా సంచాలకురాలు డా. కె. చిట్టి నరసమ్మ**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)**
వైద్య విద్యలో మృతదేహం ప్రతి విద్యార్థికి మొదటి గురువు లాంటిది. మానవ శరీరాన్ని పరిశీలించడం ద్వారా నేర్చుకునే అనుభవం వైద్య వృత్తిలో పునాది అవుతుంది అని కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అదనపు వైద్య విద్యా సంచాలకురాలు డా. కె. చిట్టి నరసమ్మ అన్నారు.
సోమవారం కర్నూలు మెడికల్ కాలేజ్ ఆనాటమీ విభాగంలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులచే "కేడావర్ ఓత్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, తమ మృతదేహాలను స్వచ్ఛందంగా దానం చేసినవారు, అలాగే అనాథలుగా మరణించినవారి శరీరాలు వైద్య విద్యార్థులకు ప్రాక్టికల్ అభ్యాసంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందువల్ల మృతదేహాన్ని గౌరవంతో చూడటం, సమాజంలోని పేద ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం ప్రతి వైద్య విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు.

# విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి - ఏఐఎస్ఎఫ్






**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ?6400 కోట్లు విడుదల చేయాలి**

**మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి**

**జి.ఓ. నెం.77 వెంటనే రద్దు చేయాలి**

**హాస్టల్‌లలో మౌలిక వసతులు కల్పించాలి**

**రాయలసీమ, క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)**
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.వలరాజు, బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలులో స్థానిక సిపిఐ కార్యాలయం నుండి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బస్సు జాత ప్రారంభమై, కలెక్టర్ కార్యాలయం సమీపంలో జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ
ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యలపై ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో 6400 కోట్లు పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పినా, నేటికీ కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించడం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర అని ఆరోపించారు. ప్రభుత్వ వసతిగృహాల్లో మౌలిక వసతులు లేవని, విద్యార్థులు ఆహారం, గదులు, బాత్రూముల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు.
వైసిపి ప్రభుత్వం తెచ్చిన జి.ఓ. నెం.77 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్, నేడు సంవత్సరం గడిచినా దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. రాష్ట్రంలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
నారా లోకేష్ "విద్యాశాఖ మంత్రి" కంటే "విదేశాలు తిరిగే మంత్రి"గా మారిపోయారని వ్యాఖ్యానిస్తూ, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాయలసీమ, క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర అనంతరం ఈ నెల 12న అనంతపురంలో ముగింపు సభ నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమరశీల పోరాటాలు చేపడతామని ప్రకటించారు.
సభలో ఏఐవైఎఫ్ నాయకులు, వామపక్ష విద్యార్థి నాయకులు భాస్కర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.శ్రావణి, ప్రధానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు, రాష్ట్ర నాయకులు జి.చంద్రశేఖర్, మస్తాన్, ఫణీంద్ర, చలపతి నాగభూషణం, హరిత, యశ్వంత్, మాధవ, అమర్, అభి, షాబీర్ భాష తదితరులు పాల్గొన్నారు.





# గుమ్మగట్టు ఈశ్వరయ్యకు గౌరవ డాక్టరేట్

## సత్కరించిన రోటరీ క్లబ్, ఉపాధ్యాయ సంఘం సభ్యులు



గౌరవ డాక్టరేట్ పొందిన గుమ్మగట్టు ఈశ్వరయ్య ను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు కె. శాంతరాజ్ తదితరులు



విజిలెన్స్ మానిటరింగ్ సంయుక్త కార్యదర్శిని సత్కరిస్తున్న మాజీ సైనికులు వేణుగోపాల్, అడ్వకేట్ నీలం ఆంజనేయులు

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** సామాజిక సేవా రంగాల్లో అత్యుత్తమ సేవలకు గాను శ్రీ సత్యసాయి జిల్లా ఓబుల దేవర చెరువు మండలం కొండకమర్ల గ్రామానికి చెందిన విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్, సఫాయి కర్మ చారి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మగట్టు ఈశ్వరయ్యకు గౌరవ డాక్టరేట్ లభించింది. అక్టోబర్ 25న ఆసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో గుమ్మగట్టు ఈశ్వరయ్యను సత్కరించింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల , సఫారీ కర్మ చారి కార్మికుల పట్ల చూపిన కృషిని గుర్తించి గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. సోమవారం ఉపాధ్యాయుల సంఘం సభ్యులు, రోటరీ క్లబ్ సఫాయి కర్మ చారి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి , విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుమ్మగట్ట ఈశ్వరయ్యను పలువురు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను రోటరీ క్లబ్ సభ్యులు శాంతరాజ్, మాజీ సైనికులు వేణుగోపాల్, ఎస్సీ సంఘం నాయకులు, టీచర్ల సంఘం నాయకులు వెంకటనారాయణ, అడ్వకేట్ నీలం ఆంజనేయులు, చంద్రశేఖర్, నాగరాజు, భూపాల్ నాయుడు, రికార్డ్ అసిస్టెంట్ గడ్డం ముత్యాలప్ప తదితరులు ఘనంగా సత్కరించారు. ఆయన అందించిన సేవలకు గాను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎన్నికైన గుత్తి విద్యార్థి





**గుత్తి నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు బీబీఏ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యాభ్యసిస్తున్నటువంటి ఎస్ మహమ్మద్ ఆసిఫ్ ఎస్కే యూనివర్సిటీ ఫుట్బాల్ జట్టుకు ఎన్నిక కావడం జరిగినది. గుంతకల్ పట్టణంలో ఎస్ ఎస్ జి ఎస్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన ఫుట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎన్నిక కావడంతో కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి సీఈవో ఏ శ్రీరాములు , పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల డాక్టర్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు సీఈఓ, పి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో విజయానికి కృషి చేస్తున్నటువంటి కళాశాల పిడి కే రవికుమార్ ను అభినందిస్తూ ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని మంచి భవిష్యత్తు ఉంటుందని తెలుపుతూ అదేవిధంగా ఎస్కే జట్టుకు ఎన్నికైనటువంటి విద్యార్థికి శాలువా కప్పి సన్మానం చేసి నగదు బహుమతి ప్రకటించడం అయినది. ఈ సందర్భంగా పీటి రవికుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీకి ఎంపికైనటువంటి విద్యార్థి సౌత్ జోన్ యూనివర్సిటీ క్రీడలలో భాగంగా కేరళ నందు కాలికట్ యూనివర్సిటీ నందు నిర్వహించే పోటీలలో పాల్గొనడం జరుగుతుంది అని అందులో కూడా విజయం సాధించాలని పేర్కొనడం జరిగినది. క్రీడాకారుడు మాట్లాడుతూ ప్రోత్సహించినటువంటి కళాశాల యాజమాన్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగినది

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## స్కానింగ్ కేంద్రాలపై గట్టి నిఘా చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్






**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా క్షేత్రస్థాయిలోఅమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పి.సి %డ% ఎన్ డి టి యాక్ట్ ( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం) అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రిఏట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోప్రస్తుతం ఉన్న 185 స్కానింగ్ సెంటర్ పని తీరు పై గట్టి నిఘాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా బాల్య వివాహాలపై అవగాహనతోపాటు లింగనిర్ధారణ నేరమనీ తెలియజేస్తూ విస్తృతంగా ప్రజల్లోఅవగాహన కార్యక్రమాలు కల్పించాలని ఆదేశించారు.క్షేత్ర స్థాయిలోనిఆరోగ్యశాఖ సిబ్బంది ,పోలీసు,న్యాయశాఖ అధికారులు, మరియుస్వచ్ఛందసేవాసంస్థలు,సమన్వయంతో పని చేయాలని గర్భస్థలింగ నిర్ధారణ గురించి సమాచారం అందించాలన్నారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర గట్టి నిఘా ఉంచి చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ చేసే ఆయా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్కానింగ్ కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలో ఉల్లంఘించినట్లు తనిఖీలలో రుజువైతే ప్రభుత్వ నియమ నిబంధన మేరకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో ఏ ఆడపిల్ల కూడా పుట్టకముందే చనిపోకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, గంజాయి డ్రగ్స్ నివారణఎంతోముఖ్యమైనవని అలాగేచట్టరీత్యా లింగనిర్ధారణ చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా సరిహద్దుల్లో కర్ణాటక ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాలలో కూడా గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డేకాయ్ ఆపరేషన్లను నిర్వహించాలని, ఇంటలిజెంట్ రింగ్ నివేదిక అందించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా ప్రణాళిక బద్ధంగాచర్యలుతీసుకోవాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే అలాంటివారిపైచర్యలుతప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.అనంతరంజిల్లాలో పనిచేస్తున్న సహాయ పునరుత్పత్తి కేంద్రాల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల ప్రాముఖ్యత వారి చదువు సాధికారతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలలో డి ఎం హెచ్ ఓ డా. ఈ. బి.దేవి, స్త్రీ వైద్య నిపుణులు డా. శంషాద్ బేగం, ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా. దుర్గేష్, రెడ్స్ భానుజా, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యపై మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ

## ప్రజల పునరావాసం, పరిహారం అంశాలపై చర్చ - సత్యకుమార్ యాదవ్



**శ్రీ సత్య సాయి ముదిగుబ్బ, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లి గ్రామ ప్రజలు, రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న ముంపు సమస్య, పరిహారం, మరియు పునరావాసం అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో సమర్పించిన లేఖలో ప్రస్తావించిన అంశాలను గుర్తుచేస్తూ, గ్రామ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ "పొడరాళ్లపల్లి గ్రామ ప్రజలు వరసగా ప్రతి సంవత్సరం ముంపు బాధను అనుభవిస్తున్నారు. ఇది కేవలం ఒక పర్యావరణ సమస్య కాదు, ఇది ప్రజల జీవనోపాధికి, వ్యవసాయానికి నష్టం కలిగించే ప్రధాన సమస్య. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలి. ప్రజలకు న్యాయం జరిగేలా పరిహారం, పునరావాసం ప్రక్రియ వేగవంతం కావాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించి "పొడరాళ్లపల్లి గ్రామ ప్రజల సమస్యపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటాం. శాఖాధికారులను ఇప్పటికే దీనిపై నివేదిక కోరాం. త్వరలోనే అనుకూల నిర్ణయం వస్తుంది" అని హామీ ఇచ్చారు.

# వృద్ధురాలిని కాపాడిన హమాలీలు

## కేసీ కెనాల్ లో కొట్టుకుపోతుండగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడిన వైనం





**బండి ఆత్మకూరు, నవంబర్ 11,( రిపబ్లిక్ న్యూస్):-** కేసీ కెనాల్ లో కొట్టుకుపోతున్న వృద్ధురాలి ప్రాణాలు కాపాడి శభాష్ అని పంచుకున్నారు.. హమాలీలు. వీరిలో హమాలీ నాగేంద్ర చాకచక్యంగా వ్యవహరించి ఆమెను ఒడ్డుకు చేర్చారు.ఎస్ ఐ జగన్మోహన్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.వెలుగోడు మండలం, బోయరేవుల గ్రామానికి చెందిన చాబోలు ఓబులమ్మ అనే 60 సంవత్సరాల యవస్సు గల వృద్ధురాలు బండి ఆత్మకూరు సమీపంలోని వారధి వంతెన వద్దనున్న గుడిలో సోమవారం మధ్యాహ్నం భోజనం చేసి చేతులు కడిగేందుకు కేసి కెనాల్ లో దిగింది. ఈ క్రమంలో ఆమె అదుపు తప్పి ప్రమాద వశాత్తూ నీళ్లలో పడి కొట్టుకు పోయింది. అయితే అదే సమయంలో రామపురం రహదారి వద్ద కేసి కెనాల్ కట్టపైన హమాలీలు లారీకి వడ్లు లోడు చేస్తున్నారు. కేసి కెనాల్ నీటిలో ఎవరో మహిళ కొట్టుకు పోతూన్నట్లు గుర్తించిన హమాలీ నాగేంద్ర ముందుగా పోలీసులకు సమాచారం అందించి తోటి హమాలీలతో కలిసి కొట్టుకు పోతూన్న వృద్ధురాలిని ఒడ్డుకు చేర్చారు. ఈ క్రమంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వృద్ధురాలిని స్టేషన్ కి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారికి అప్పజెప్పారు. ఈ సందర్భంగా హమాలీ నాగేంద్ర, ఇతర హామాలీలను ఎస్ ఐ అభినందించారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్







**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** గుత్తి పట్టణం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో అనేక మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు కూలి పనులు చేసుకుంటూ కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగా అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిరుపేదలు నాయకులు కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ఇండ్లు లేని నిరుపేదలకు స్థలాలను మంజూరు చేయాలని, ప్రభుత్వం వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి పి.కృష్ణ మాట్లాడుతూ సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ నెలకు వేల రూపాయల చొప్పున అద్దెలను చెల్లిస్తూ నిరుపేదలు బ్రతుకుతున్నారన్నారు. వారి జీవన పరిస్థితిలో భాగంగా సొంత ఇండ్లు లేక, చాలీచాలని కూలి డబ్బులతో బాడిగలు చెల్లించలేక అవస్థలు పడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు రామాంజనేయులు, కృష్ణ కోరారు. అనేక సంవత్సరాలుగా కలెక్టర్లకి ఎమ్మార్వోలకి రాజకీయ నాయకులకు రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చిన కూడా వారు పేద వాళ్లని పట్టించుకొనే పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోయిన కూడా ఇంతవరకు స్థలాలు పక్క ఇండ్లు మంజూరు చేయకపోవడం బాధ బాధాకరమన్నారు. ఎన్నికల ప్రచారాలలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకి ఇండ్లు కట్టిస్తామని మరియు వెంటనే స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారన్నారు. ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల చాలీచాలని కూలి డబ్బులతో బ్రతుకీడుస్తున్నట్లు వారు తెలిపారు. సొంత ఇండ్లు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్నటువంటి వారికి వెంటనే స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించాలని ఏఐకేఎంఎస్ నాయకులు రామాంజనేయులు, కిష్ట డిమాండ్ చేశారు. మంజూరు చేయలేని యెడల గుత్తి మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. అనంతరం అఖిలభారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో గుత్తి మండలంలో ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే స్థలాలు మరియు పక్కా గృహాలను నిర్మించాలని మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పక్రుద్దీన్, వెంకటేష్, రాజశేఖర్, ధనుంజయ్, శివ, రామాంజనేయులు, దస్తగిరమ్మ, నజీర్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు గ్రామంలో ఘనంగా సిద్ధి బుద్ధి వినాయక స్వామి ధ్వజస్తంభ మహోత్సవం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలంఏటూరు గ్రామంలో సోమవారం నాడు సిద్ధి బుద్ధి వినాయక స్వామి ఆలయంలో ధ్వజస్తంభ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్ర మాన్ని నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "గ్రామ దేవాలయాలు గ్రామాల ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకలు. భక్తుల అంకితభావం వల్లే ఇలాంటి మహోత్సవాలు విజయవంతంగా జరుగు తున్నాయి," అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి మరియు దేవాలయ అభివృద్ధికి తాను అవసరమైన సహాయం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# వేములపల్లిలో పీఏసీఎస్ చైర్మన్‌గా ముక్కపాటి నరసింహారావు ప్రమాణ స్వీకారం




**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మండలం, వేములపల్లి: కంచికచర్ల మండలంలోని వేములపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) కొత్త చైర్మన్‌గా ముక్కపాటి నరసింహారావు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథు లుగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో సహకార సంఘాల పాత్ర అత్యంత కీలకం," అని పేర్కొన్నారు. రైతులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడానికి నూతన చైర్మన్ కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ, "వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకు తరపున అన్ని విధాల సహకారం అందిస్తాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతు నాయకులు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పెద్ద రామాలయం ఎదురుగా వీరవల్లి వారి నూతన గృహ నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని పెద్ద రామాలయం గుడి ఎదురుగా, వీరవల్లి కిరణ్ కుమార్ మరియు మణికంఠ బ్రదర్స్ సంయుక్తంగా నిర్మాణం చేయనున్న నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు, శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించబడి, స్థానిక ప్రజలు మరియు ఇతర నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ గృహ నిర్మాణం ప్రాంత అభివృద్ధికి, సమాజానికి మార్గదూచిగా నిలవనున్నదిగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమం జగ్గయ్యపేట పట్టణంలో సామాజిక, ఆర్థిక రంగాలలో ఇంట పురోగతికి తోడ్పడే ఘట్టంగా చెప్పుకోవచ్చు. వీరవల్లి కిరణ్ కుమార్ యొక్క దేవునికి మరియు సమాజానికి సేవా భావనతో నూతన సంధులు సృష్టించడం విశిష్టం

# "చట్టబద్ధ దత్తత ఒక వరం

: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్



**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం అనేది ఉత్తమ మార్గమని తెలిపారు. ఈ సందర్భంలో, ఎలాంటి దళారీలను నమ్మకూడదని, దత్తత కోసం సమగ్ర బాలల సంరక్షణ పథకం మరియు జిల్లా స్త్రీ–శిశు సంక్షేమ శాఖ ద్వారా మాత్రమే ప్రక్రియలను కొనసాగించాలని సూచించారు. సోమవారం, కలెక్టర్ లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మరియు అధికారులు తో కలిసి శ్రీ పింగళి వెంకయ్య హాల్లో దత్తత అవగాహన పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రత్యేక అవసరాల పిల్లల దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు కూడా ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, %ఐఅ%ఎ ఎం. లక్ష్మీనరసింహం, %ఐవీఎ% డా. ఎం. సుహాసిని, %ఐఖఎ% రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో ఆర్కా సోలార్ పవర్ రూఫ్‌టాప్ ప్లాంట్ ప్రారంభం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో భాగంగా పట్టణానికి చెందిన గోపు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఆర్కా సోలార్ పవర్ రూఫ్‌టాప్ ప్లాంట్ను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభిం చారు. ఈ ప్లాంట్ సత్యనారాయ ణపురం సాయిబాబా గుడి ఎదురుగా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సౌరశక్తి ఎప్పటికీ తరగని సహజ వనరు. ఇది శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించి పర్యావర ణాన్ని కాపాడుతుంది. సౌర విద్యుత్ ఉత్పత్తి సమయంలో హానికర వాయువులు ఉత్పత్తి కాకపోవడం వలన వాతావరణ మార్పులను నియంత్రించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది," అని అన్నారు. అలాగే, ప్రజలు తమ ఇళ్లపై లేదా వ్యాపార సంస్థలపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవ డమే కాకుండా, నెట్ మీటరింగ్ ద్వారా అదనపు విద్యుత్తును విక్రయించి ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో భారత్ పునరుత్పాదక శక్తి రంగంలో ప్రపంచంలో అగ్రస్థానం లో నిలుస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సౌరశక్తి వినియోగంలో ఆదర్శం గా నిలుస్తోంది," అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబు, నూకల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్. అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను పి.జి.ఆర్.ఎస్. అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచడానికి, మరింత మెరుగైన మరియు సంతృప్తికరమైన పరిష్కారాలను అందించడానికి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో, సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ: అర్జీల పరిష్కా రంలో విధానపరమైన లోపాలు (ప్రొసీజర్ లాప్సెస్) లేకుండా చూడాలని అర్జీల పరిష్కారం సరిగా నిర్వహించని అధికారు లపై చర్యలు తీసుకోవాలనిఫిర్యాదుల ఆడిటింగ్ ను నిక్కచ్చిగా నిర్వహించాలనికీలక ప్రగతి సూచికలు (%ఖూ×%) మరియు నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక (%శాష్ఱఱశీఅ ర్రాశ్రీఖఅ%) లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని సూచించారు. పి.జి.ఆర్.ఎస్. కు అందిన అర్జీలు: సోమవారం జరిగిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో మొత్తం 155 అర్జీలు స్వీకరించ బడ్డాయి. శాఖల వారీగా వర్గీకరణ ఇలా ఉంది:రెవెన్యూ శాఖ: 51పోలీస్ శాఖ: 23పురపాలక పరిపాలన %ఉ% పట్టణాభివృద్ధి శాఖ: 20ఆరోగ్య %ఉ% పంచాయతీరాజ్ శాఖ: 8డిఆర్డిఏ: 6దేవదాయ శాఖ: 5విద్య, గృహ నిర్మాణం, జలవనరులు, సర్వే శాఖ: 4 చొప్పునవిభిన్న ప్రతిభావంతుల సంక్షేమం %ఉ% గ్రామీణ నీటి సరఫరా: 3 చొప్పునఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# "శ్రీ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం"

# విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా జరిగాయి




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు, సెంట్రల్ నియోజక వర్గం లోని 60వ డివిజన్ వాంబే కాలనీలో నూతనంగా నిర్మించిన "శ్రీ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం" లో విగ్రహప్రతిష్ఠాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అత్యంత వైభవం గా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు హాజరై, మహా శివుని భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వహిం చి అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ: "ఈ దేవాలయ నిర్మాణం స్థానిక భక్తుల చిరకాల వాంఛ. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఈ పనులను పూర్తి చేయడంలో పూర్తి సహకారం అందించాను. పవిత్రమైన కార్తీక మాసం, ముఖ్యంగా కార్తీక సోమవారం సందర్భంగా పరమశివుడి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామం. ఈ దేవాలయ నిర్మాణం స్థానిక ప్రజల ఐక్యతకు, భక్తికి నిదర్శనం."అనంతరం, నియోజకవర్గంలో %చీణూ% ప్రభుత్వం కేవలం దేవాలయాలకే కాక, మసీదులు, చర్చిలతో సహా అన్ని మతాల వారికి గౌరవం చూపుతూ, వారి సంప్రదాయాల ప్రకారం సహకరిస్తున్నదని, మత సామరస్యాన్ని పెంపొందించ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని మతాల పండు గలకు, కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. డివిజన్ నాయకులు కంచి ధన శేఖర్ మాట్లాడుతూ: "ఈ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బొండా ఉమా ?1,00,000 రూపాయల విరాళం అందించడం, ఇతర దాతల సహకారంతో ఇంత మహత్తరమైన ఆలయాన్ని నిర్మించడం అత్యంత సంతోష కరం. మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేడుకల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి, మంచినీరు, తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించాం. ఈ మహా శివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాం."ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కంచి దుర్గ, కన్వీనర్ కంచి ధన శేఖర్, డివిజన్ అధ్యక్షులు బేవర సూర్య, ప్రధాన కార్యదర్శి కంచేటి నాగరాజు, ఇంచార్జ్ మల్లేశ్వరరావు, బొగతా శ్రీరాములు, రామారావు, ఆలయ కమిటీ, రైల్వే ప్రసాద్, మురళీకృష్ణ, కొండ, మైనంపాటి సుబ్బలక్ష్మి, మరియు ఇతర డివిజన్, ఆలయ కమిటీ సభ్యులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# నందివర్గం, బనగానపల్లె పోలీసు స్టేషన్ లు ఆకస్మిక తనిఖీ

**సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచండి..**


**శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచెయ్యండి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా దిశ నిర్దేశం**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ డోన్ సబ్ డివిజన్ పరిధిలోని నందివర్గం, బనగానపల్లె పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు ,లాకప్ గదులు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ రికార్డులు, జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ఐటీ కేసులు, సీసీటీఎన్ఎస్, పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలు మొదలగు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలు, గ్రామాలలో పరిస్థితులపై, స్టేషన్ ఆవరణలో వివిధ కేసులలో పట్టుబడిన వాహన వివరాలు కేసుల స్థితిగతులపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు, మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు గ్రామాలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచి అక్కడ ఎలాంటి అల్లర్లు,గొడవలు జరుగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్తులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక



కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి విధులు ,వ్యక్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

# యోగ పోటీలలో జిల్లా స్థాయి నుండి ఉత్తమ ప్రతిభ తో

## రాష్ట్రా స్థాయి కి ఎంపికైన తేజశ్రీని అభినందించిన టిడిపి నాయకులు

**కుప్పం టౌన్ ప్రతినిధి 10, నవంబర్ ( రిపబ్లిక్ న్యూస్ )** చిత్తూరు జిల్లా, కుప్పం టౌన్ జయప్రకాష్ రోడ్డులో నివాసముండే శ్యామల, కృష్ణమరాజు దంపతుల కుమార్తె కుమారి తేజశ్రీ జిల్లాస్థాయి యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కుప్పం మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్‌కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వన్యకుల కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్, కౌన్సిలర్ వేలు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక పార్టీ అధ్యక్షుడు లోకేష్, బూత్ కన్వీనర్ మణి, ప్రకాష్, నాయకులు కిరణ్‌కుమార్, ఆర్ముగం తదితరులు చిన్నారి తేజశ్రీ నివాసానికి చేరుకుని ఘనంగా సన్మానించారు.



అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి చిన్న వయసులోనే ఇంత గొప్ప ప్రతిభ కనబరచడం గర్వకారణమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారికి ప్రోత్సాహకంగా ఆర్థిక సాయం అందజేసి, ఆమె ప్రతిభను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పి.కే.యం. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఈ సందర్భంగా తేజశ్రీ సాధనపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కేజీబీవీ మద్దికేర ప్రిన్సిపల్‌పై విద్యార్థుల ఆందోళన

### -కుల వివక్ష, అవినీతి ఆరోపణలతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)** కర్నూలు జిల్లా మద్దికేర కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, జిల్లా బాలల అభివృద్ధి అధికారి (%ఐజజణూ%) స్నేహలత అణచివేతలను అరికట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు సోమవారం కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూపాఠశాలలో దళిత విద్యార్థులపై కుల వివక్ష ప్రదర్శిస్తూ, చేతులతో వేధింపులకు పాల్పడుతున్నారు. మెనూ ప్రకారం భోజనం ఇవ్వకపోవడం, మిగిలిన అన్నాన్ని మళ్లీ వేడి చేసి పెట్టడం వంటి అన్యాయాలు జరుగుతున్నాయి అని ఆరోపించారు. విద్యార్థుల వివరాల ప్రకారం274 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో సుమారు 40 కిలోల చికెన్ అవసరం ఉన్నప్పటికీ, కేవలం 8 కిలోల మాత్రమే తెచ్చి పంచుతున్నారని, ఒక్కొక్కరికి ఇవ్వాల్సిన 160 గ్రాముల పౌష్టికాహారం ఇవ్వకుండా డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూప్రిన్సిపల్ అవినీతి చర్యలకు జిల్లా బాలల అభివృద్ధి అధికారి సపోర్ట్ ఇస్తున్నారు. ఈ కారణంగా విద్యార్థుల హక్కులు దెబ్బతింటున్నాయి. ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించాలని, పాఠశాలలో కుల, మత వివక్ష లేకుండా చూడాలనికలెక్టర్‌ను కోరారు. ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు . మైఖేల్ చెరువు చంద్ర. ప్రవీణ్. గుండాల లక్ష్మీదేవి స్కూల్ చైర్మన్ యు. గౌతమి. ఎం దేవమణి. పారా సుష్మ. గద్దల అవంతిక. గద్దల లాస్య. టీ మేఘన. గుండాల కృష్ణవేణి. బురదల అనిత. గుండాల గౌరీ. జి కావేరి. గద్దల సప్న. పారా భాగ్యలక్ష్మి వెల్లిపోగల లక్ష్మీదేవి. బండారు ఉల్లిగప్ప. గుత్తి జగన్నాథ్. గద్దల బుజ్జయ్య. తాలూరి ఉమాకాంత్. పారా శివ. ఎస్ ఎఫ్ ఐమండల అధ్యక్షుడు .వంశీ. పారా గణేష్ యు వెంకటేష్. పారా చంద్ర. ఓ వీరేష్ పాల్గొన్నారు

# డీఈఓ సామ్యూల్ పాల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### -పిడిఎస్యు,డిఎస్యు -జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిరాహార దీక్షలు చేస్తాం

**ఎమ్మిగనూరు, నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా విద్యాధికారి డీఈఓ శామ్యూల్ పాల్ డీఈఓ గా ఉద్యోగ అర్హత లేకున్నా అక్రమ మార్గం ద్వారాడి ఈ ఓ గా పదోన్నతి తెచ్చుకున్నారు. అందుకు జిల్లాలో విద్యా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ధనార్జన ధ్యేయంగా అవినీతికి పాల్పడుతూ విద్యా వ్యవస్థ పక్కదారి పట్టిస్తున్నాడు ఇలాంటి అధికారిపై విచారణ కమిటీ వేసి తొలగించాలని పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, డీఎస్ యూ రాష్ట్ర కన్వీనర్ శరత్,నాయకులు రవి డిమాండ్ చేశారు అనంతరం ప్రజావేదికాలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి గా ఉన్న సామ్యూల్ పాల్ కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొంది ఎటువంటి విద్యార్హత లేకుండా డీఈఓ గా దొంగ చాటున పదోన్నతి తెచ్చుకున్నాడు అక్రమ మార్గాలు ద్వారా ఆయన ఒక పక్కన ఉద్యోగం చేస్తూ మరొక చోటా బీఈడీ చేశాడు ఇది ప్రభుత్వాన్ని మోసం చేశాడు అలాగే సర్వీస్ లో ఉండగా ఇలా కోర్సులు చేయడం చట్టరీత్య నేరం అలాగే ఈయన డిఈఓ గా ఉంటూ ప్రవైట్ విద్యా సంస్థలకు వత్తాసు



పలుకుతున్నాడు. ఈ మధ్య కాలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు అని చెప్పు విచారణ కమిటీ అంటూ వచ్చి పలు ప్రవైట్ పాఠశాలలో హడహుడి చేసి వారితో లోపకారి ఒప్పందం చేసుకొని వారితో డబ్బులు తీసుకొని చూసి చూడనట్లు ఉంటున్నారు. మొన్న కర్నూలు నగరం లో కీర్తి ప్రవైట్ పాఠశాలలో గోడ కూలి విద్యార్థిని చనిపోతే పాఠశాల సీజ్ చేశాము అని చెప్పి తరవాత అదే పాఠశాలకు కోర్టు నుండి అనుమతి తెచ్చుకోండి అని సలహా ఇచ్చి . ఆ పాఠశాల పై ప్రభుత్వ పరంగా తదుపరి కోర్టు పిటిషన్ దాఖలు చేసి కోర్టు పరంగా బాధితులకు న్యాయం చేయకుండా ప్రవైట్ యాజమాన్యాలు అనుకూలంగా వ్యవహరించాడు. అలాగే మంత్రాలయం లో గ్లోబల్ జీనియస్ స్కూల్ లో విద్యార్థి పై చేయి చేసుకున్న డ్రైవర్ అలాగే పాఠశాలలో సరిఅయిన పద్ధతులలో పాఠశాల నిర్వహించడం లేదు అన్ని రికార్డులు స్వయాన డీఈఓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం అని చెప్పి వెళ్లిపోయి ఆ పాఠశాల పై నోటీస్ కూడా ఇవ్వలేదు అని అన్నారు. అలాగే గతంలో ఇదే జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఉన్నపుడు నుండి ప్రవైట్ పాఠశాలపై అనేక సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకుండా ఎవరు ఫిర్యాదు చేస్తే వారినీ పిలుచుకొని బేరసాలు చేస్తున్నాడు ఇలాంటి అక్రమ మార్గాలు వచ్చిన వారికి ఇలాగే ఉంటుంది ఉన్నత అధికారులు ఇలాంటి వారికి డీఈఓ పదోన్నోతి ఇవ్వడం సిగ్గు చేటు అన్నారు జిల్లాలో విద్యా వ్యవస్థ నాశనం అవుతుంది అన్నారు ఆయన పై విచారణ చర్యలు తీసుకోనీ జిల్లా విద్యా వ్యవస్థ ను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్,అఖిల్, నరసన్న, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్) ద్వారా వచ్చిన అర్జీలకు ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ప్రజలు ఎంతో నమ్మకంతో దూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్‌కు అర్జీలు ఇస్తున్నారని, వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.

అర్జీదారుల సమస్యను స్వయంగా పరిశీలించి, వారితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు చెప్పి, ఎండార్స్‌మెంట్‌ను స్వయంగా లేదా వాట్సాప్ ద్వారా పంపించాలి అన్నారు.

ఇంప్రాపర్ రెడ్రెస్సల్ జరిగిందని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె హెచ్చరించారు. "ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేస్తే చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.



ముందుగా విజయవాడ సీఎంఓ కార్యాలయం నుండి చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు కలెక్టర్‌తో మాట్లాడుతూ హెచ్వోడీలు స్వయంగా అర్జీదారులను సంప్రదించి సమస్య పరిష్కారం సాధ్యంకాకపోతే కారణాలు వారికి వివరించి, ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు.

తదనంతరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, బిఎల్వోలను ఇంటింటికీ వెళ్లి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి దీప్తి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...

## గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

**అమరావతి, నవంబర్ 10:** 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# యువ మేధలకు మద్దతుగా రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ప్రారంభం

### - స్టార్టప్‌ల కోసం కొత్త చొరవ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** 2025న రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ప్రారంభం జరిగింది.

ఈ హబ్ యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి, కొత్త ఆవిష్కరణలను సాధించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మరియు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కి సబ్ అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఐదు స్టార్టప్‌ల వ్యాపార నమూనాలను ప్రదర్శించి, వాటి ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు. కలెక్టర్ డా.లక్ష్మీశ చెప్పారు, "హబ్ మరియు స్పోక్ మోడల్ ద్వారా కొత్త ఆవిష్కరణలను ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతోంది. ఇగ్నైట్ సెల్ ద్వారా ఈ హబ్ కార్యకలా పాలు, అందుబాటులో ఉన్న అవకాశాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి."ఈ కార్యక్రమం ద్వారా యువత కు మార్గదర్శనం, స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యం.

# మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం

### ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వైద్యాధికారులు కోరడం జరిగినది



**పామిడి నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా పామిడి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు మాల మానాడు సంఘంఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పామిడి తాహసిల్దారి సునీత ,ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ శివ కార్తీక్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో పామిడి తాహసిల్దారి సునీత సూపర్డెంట్ వైద్య అధికారి శివ కార్తీక్ ,మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలకల బాల రామాంజనేయులు , మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీలా రామాంజనేయులు, వైద్య అధికారులు, నర్సులు ,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, స్టాపు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టైక్వాండోలో మెరిసిన కర్నూలు విద్యార్థులు

### రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు విజేతలను అభినందించిన కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)**రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన కర్నూలు జిల్లా విద్యార్థులను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అభినందించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో, కడప జిల్లా రైల్వే కోడూరులో నిర్వహించిన బాలికల విభాగం అండర్%-%19 పోటీలలో సుగందిని వెండి పతకం, ఇంద్రాణి కాంస్య పతకం సాధించారని, ఏలూరు లో నిర్వహించిన అండర్%-%17 విభాగంలో లేఖ్యశ్రీ చందన వెండి పతకం, నక్షత్ర కాంస్య పతకం, బాలుర విభాగంలో రేవంత్ కాంస్య పతకం సాధించారని కలెక్టర్ వివరించారు. ఈ విజయాలకు కారణమైన కోచ్ షబ్బీర్ హుస్సేన్‌ను కూడా కలెక్టర్ అభినందించారు. ఆమె మాట్లాడుతూ, బాలికలు టైక్వాండో వంటి క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారు. సమాజంలో ధైర్యసాహసాలతో ముందుకు సాగేందుకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని. పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, డిఎస్‌డిఓ భూపతి రావు, అండర్%-%19 సెక్రటరీ రాఘవేంద్ర, అండర్%-%17 సెక్రటరీ కృష్ణ, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్లలో ఘనంగా సహస్ర లింగాభిషేకం



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం పరిటాల శివారు నక్కలంపేట గ్రామంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఘనంగా సహస్ర లింగాభిషేకం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మాగంటి వెంకట రామారావు (అబ్బాయి) మరియు సుజాత దంపతులు భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మరియు నందిగామ ఎమ్మెల్యే, విప్ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవినేని ఉమా మాట్లాడుతూ, కార్తీక మాసం శివభక్తులకు అత్యంత పుణ్యప్రదమైనది అని, సహస్ర లింగాభిషేకం ద్వారా సమాజం లో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమా లు గ్రామీణ ప్రజల్లో భక్తి, ఐక్యతా భావాలను పెంపొందిస్తాయని గుర్తించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని "ఓం నమః శివాయ" నినాదాలతో ఆవేశభరితంగా పూజల్లో భాగంగా నటించారు. అనంతరం నిర్వాహకులు దేవినేని ఉమా, తంగిరాల సౌమ్యలకు శివాలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. గ్రామ పెద్దలు, ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతి నిధులు మరియు భక్తులు ఈ పవిత్ర సందర్భాన్ని సాక్షాత్కరించారు.

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో లోక కళ్యానార్థం ఘనంగా శివపార్వతుల కళ్యాణం

### ఐఎంఏ నంద్యాల అన్ని మతాల పర్వదినాలు నిర్వహించడం ఆనవాయితీ: డాక్టర్ రవి కృష్ణ





**నంద్యాల బ్యూరో, నవంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని నంద్యాల ఐ ఎం ఏ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆర్ద్ర నక్షత్రంలో స్థానిక సంజీవనగర్ రామాలయం లో శివపార్వతుల కళ్యాణం, అభిషేక పూజలు నిర్వహించారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ నిర్వహణలో, ప్రముఖ సిద్ధాంతి కార్తికేయ శర్మ పౌరోహిత్యంలో కల్యాణోత్సవం మూడు గంటలపాటు ఘనంగా నిర్వహించారు. కార్తికేయ శర్మ కార్తీక మాసంలో శివపార్వతుల కళ్యాణ విశిష్టతను వివరించారు.కళ్యాణోత్సవం, అభిషేక పూజలలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సతీమణి సునంద, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి, మాజీ ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ , డాక్టర్ హరిత, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ లలిత,డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ పెసల అశోక్ కుమార్, డాక్టర్ సునీత, డాక్టర్ పాండురంగారావు, డాక్టర్ శైలజ, డాక్టర్ నిరంజన్ రెడ్డి దంపతులు కంకణ ధారణ చేసి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో అన్ని మతాల పర్వదినాలను అనవాయితీగా నిర్వహిస్తున్నామని, ఐక్య భావన కోసం, లోక కళ్యాణం కాంక్షించి శివపార్వతుల కళ్యాణం నిర్వహించామని తెలిపారు.డాక్టర్ సహదేవుడు,డాక్టర్ జఫరుల్లా పురాణ, ఇతిహాసాల లో ఉన్న కార్తీక మాస విశేషాలను శ్లోకాలతో వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ,సునంద దంపతులను శాలువా, పూల మాలతో ఐఎంఏ సభ్యులు సత్కరించారు.ఈ కార్యక్రమాలలో భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య,డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవికాంత్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ నెట్ల మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ జఫరుల్లా,డాక్టర్ షబ్నం తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ వన్ యాప్ లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేషన్ వివరాలను పొందుపరచండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేసి పిఆర్ వన్ యాప్ లో ట్యాంకుల పరిశుభ్రత మరియు క్లోరినేషన్ వివరాలను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ రాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సేవల అమలు స్థితిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ లలితా బాయి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి ట్యాంక్ శుభ్రత వివరాలు పరిశుభ్రత అనంతరం 15 రోజులకు ఒకసారి "పిఆర్ వన్ యాప్"లో అప్లోడ్ చేయడంతో పాటు క్లోరినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, దాని వివరాలను సమయానుకూలంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే స్వామిత్వ పథకం ఫేజ్%-%2 లో పెండింగ్‌లో ఉన్న గ్రామాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వచ్ఛంద్ర కార్యక్రమం కింద ఈ శనివారం వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాల్సి ఉందని, ఈ కార్యక్రమం ద్వారా బహిరంగ మలమూత్ర విసర్జన నిరోధంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పబ్లిక్ టాయిలెట్స్ అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే ప్రతి పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలిపారు.వాట్సాప్ గవర్నర్స్ సహాయంతో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న వారందరి వివరాలను అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. కౌశలం పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను, ముఖ్యంగా నంద్యాల, ఆత్మకూరు ప్రాంతాలకు సంబంధించిన వివరాలను పూర్తి చేయాలని సూచించారు. అలాగే సిటిజన్ ఈ%-%కెవైసీ, చిల్డ్రన్ వితౌట్ ఆధార్, మైగ్రేట్ ఇన్ ఏపి వంటి పెండింగ్ డేటాను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీని ప్రతి నెల 1వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని, అలాగే పంపిణీ అనంతరం పెండింగ్ మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ రాజ్ విభాగం మరియు గ్రామ సచివాలయాల సమన్వయంతో ప్రజా సేవలను అందించడం ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు




**అవుకు నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
అవుకు ఆదర్శ పాఠశాల ఏపీఎంస్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన స్కిల్ కాంపిటీషన్లో అద్భుత ప్రదర్శన కనబరచి ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ విభాగం నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ హేమీమా అన్నారు. జిల్లాస్థాయిలో ఈనెల 7న జరిగిన పోటీల్లో ఎలక్ట్రానిక్స్ విభాగపు బృందం మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థుల కృషి ఒకేషనల్ ఉపాధ్యాయులు నరేంద్ర, హుస్సేన్ వలి, నిబద్ధత బృందం స్ఫూర్తి ఫలితంగా ఈ గౌరవం లభించిందన్నారు. ఈ విజయానికి ఎలక్ట్రానిక్ ట్రైనర్ నరేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈ ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి ఈనెల 21 న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. సంబంధిత ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వం సాంకేతిక సహకారం ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతించారు. అలాగే ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపామన్నారు.

## స్విమ్మింగ్ క్రీడల్లో రాణించిన క్రీడాకారులను మంత్రి టి.జి. భరత్ అభినందన

### చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణం - మంత్రి టి.జి. భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 10)** రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ గారు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అండర్%-%17 నరసరావుపేట, అండర్%-%19 వైజాగ్, విజయవాడలో జరిగిన మాస్టర్ స్విమ్మర్స్ గేమ్స్‌లో విజేతలైన 12 మంది క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ'చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో గర్వకారణం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వంటి విలువలు పెంపొందుతాయి. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను," అని పేర్కొన్నారు.
క్రీడాకారులను సత్కరిస్తూ, వారి కోచ్‌లు మరియు తల్లిదండ్రుల కృషిని మంత్రి టి.జి. భరత్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.డి.వో భూపతి రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ పేద మహిళల డిజిటల్ సాధికారతకు డిజిలక్ష్మి పథకం

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, నవంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన డిజి-లక్ష్మి పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలకు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు డిజిటల్ సాధికారత మరియు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ అనంతరం డిజి లక్ష్మీ పథకంపై కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతి పట్టణ స్థానిక సంస్థ ) పరిధిలో సాధారణ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయని, వీటిని అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మహిళలు తమ నివాస ప్రాంతాల నుంచే ప్రభుత్వ డిజిటల్ సేవలను ప్రజలకు అందించడం ద్వారా ఉపాధి పొందగలుగుతారు. డిజి-లక్ష్మీ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనకు మరియు డిజిటల్ సాధికారతకు నూతన మార్గం చూపుతుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు డిజిటల్ సేవల సరఫరాదారులుగా మారి తమ కుటుంబాలకు ఆదాయ వనరులు సృష్టించుకుంటారని తెలిపారు. నంద్యాల జిల్లాలో మొత్తం ఆరు మునిసిపాలిటీలలో 9,710 స్వయం సహాయక సంఘాలు ఉండగా, వాటిలో 83,294 మంది మహిళా సభ్యులు ఉన్నారని వివరించారు. ఈ పథకం కింద ప్రతి 250 పేద కుటుంబాలకు ఒక కియోస్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని తెలిపారు. జిల్లాలోని 324 స్లం లెవెల్ సమాఖ్యల్లో డిజి%-%లక్ష్మి కియోస్క్ సెంటర్లు ఏర్పాటు చేయబడి, 324 మంది మహిళలు డిజిలక్ష్మిలుగా ఎంపికవుతారని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కేంద్రాల స్థాపనకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ మరియు ఇతర పరికరాల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 2.50 లక్షల వరకు రుణం అందించబడుతుందని తెలిపారు. ఈ కేంద్రాలు "మీ సేవా కేంద్రాల" మాదిరిగా పనిచేస్తూ, అందించే సేవలకు అనుగుణంగా డిజిలక్ష్మిలకు కమిషన్ లభిస్తుందని వివరించారు.ఈ పథకం ప్రధానంగా డిజిటల్ సాధికారత, ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయం ఉపాధి, మరియు ప్రభుత్వ సేవలను ప్రజల దరిదాపుల్లోకి తేవడం వంటి నాలుగు ప్రధాన లక్ష్యాలను సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు.

# విజయవంతమైన ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సదస్సు

### 8,9 తేదీలలో రెండు రోజులపాటు నంద్యాలలో నిర్వహణ -25 మంది జాతీయస్థాయి యూరాలజీ నిపుణులు ప్రసంగించారు

### 300 మంది యూరాలజీ వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు: డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి, నిర్వాహక కార్యదర్శి




డాక్టర్ అనూప్ కుమార్.




డాక్టర్ చంద్రమోహన్



డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ వైద్య సంఘం ( సొసైటీ ఆఫ్ జెనిటో యూరినరీ సర్జన్స్) ఆధ్వర్యంలో నంద్యాల,కర్నూలు జిల్లాల యూరాలజీ సంఘాల సంయుక్త నిర్వహణలో గత శని, ఆదివారాలలో నంద్యాలలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి యూరాలజీ వైద్య వైజ్ఞానిక సదస్సు విజయవంతమైందని సోమవారం సదస్సు నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి, నిర్వాహక కమిటీ కోశాధికారి డాక్టర్ జై బాబు రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ దాసరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో 25 మంది జాతీయస్థాయిలో పేరుగాంచిన యూరాలజీ వైద్యనిపుణులు జననేంద్రియ, మూత్ర పిండాలు,మూత్రాశయం,మూత్ర నాళాలు, ప్రోస్టేట్ వ్యాధుల చికిత్సలో వచ్చిన అధునాతన మార్పులు, వినియోగంలోకి వచ్చిన అత్యంత ఆధునిక పరికరాలపై మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా యూరాలజీ వైద్యులకు అవగాహన కల్పించారని తెలిపారు. చికిత్స విధానాలపై విభిన్న అభిప్రాయాలు ఉన్న కొన్ని వ్యాధులపై చర్చ పోస్టులు నిర్వహించారు.యూరాలజీ పి.జీ.విద్యార్థులు క్లిష్టమైన వ్యాధులకు చికిత్స విధానాలపై తమ పరిశోధన పత్రాలు సమర్పించారు.ఢిల్లీ కి చెందిన సఫ్దర్ జంగ్ హాస్పిటల్ యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అనూప్ కుమార్, వారణాసిలో ఉన్న బెనారస్ హిందూ యూనివర్సిటీ యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సమీర్ త్రివేది, హైదరాబాద్ కు చెందిన దక్షిణ భారత యూరాలజీ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ చంద్రమోహన్ వంటి ప్రముఖ నిపుణులు సదస్సులో పాల్గొనడం విశేషమని అన్నారు.300 మంది ఉభయ తెలుగు రాష్ట్రాల కు చెందిన యూరాలజీ వైద్యులు ప్రతినిధులుగా సదస్సులో పాల్గొన్నారని తెలిపారు.ప్రతినిధులుగా పాల్గొన్నవారికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ తరపున నిరంతర వైద్య విద్య నాలుగు పాయింట్ల సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి వైద్యుడు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ వైద్య రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకునే సమయంలో మొత్తం 25 నిరంతర వైద్య విద్య పాయింట్లు కలిగి ఉండాలని వివరించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ తరపున పరిశీలకులుగా శాంతిరాం వైద్య కళాశాల రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఈ.పనిల్ కుమార్ సదస్సుకు హాజరయ్యారు.సూపర్ స్పెషాలిటీ విభాగానికి చెందిన రాష్ట్రస్థాయి సదస్సు నంద్యాలలో నిర్వహించడం ఇదే మొట్టమొదటిసారి అని తెలిపారు.
యూరాలజీ వైద్య విభాగానికి సంబంధించిన చికిత్సలన్ని ప్రస్తుతం నంద్యాలలో అందుబాటులో ఉన్నాయని, నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే చికిత్సలు చేయడానికి అవసరమైన అత్యంత ఆధునిక పరికరాలు, వసతులు ఉన్నాయని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కూడా అనేక యూరాలజీ చికిత్సలు పేద ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వివరించారు.నంద్యాలలో ఇంత పెద్ద వైజ్ఞానిక వైద్య సదస్సు నిర్వహించినందుకు నిర్వాహక కమిటీకి రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ లు అభినందనలు తెలిపారు.

### జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో

# టీ-ఐసీఆర్‌పీ శిక్షణ ప్రారంభం

## డిపిఎం శ్రీనివాసులు





**నంద్యాల బ్యూరో, నవంబర్ 10,(రిపబ్లిక్ న్యూస్):** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (%చీమీూూ%) కార్యక్రమం కింద, ఆర్వైయస్‌యస్%-%ఏపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో టీ%-%ఐసీఆర్‌పీలకు (బ్యాచ్%-%02) ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం నంద్యాల జిల్లాలో ప్రారంభమైంది. ఈ శిక్షణలో నందికొట్కూరు, కోయిలకుంట్ల, డోన్ డివిజన్‌ల నుండి 63 మంది పాల్గొంటున్నారు. బ్యాచ్%-%02 శిక్షణ నవంబర్ 10 నుండి 14 వరకు కొనసాగనుంది. శిక్షణ కార్యక్రమం మొదటి రోజున ప్రాజెక్టు లక్ష్యాలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, మరియు టీ%-%ఐసీఆర్‌పీల బాధ్యతలపై సెషన్లు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయ 9 సూత్రాలు, ఏ%-%గ్రేడ్ మరియు ఏటీఎం మోడల్స్, పీఎమ్‌డీఎస్/ఆర్డీఎస్, కిచెన్ గార్డెన్ వంటి అంశాలపై క్లాస్‌రూమ్ టీచింగ్‌తో పాటు ప్రాక్టికల్ సెషన్లు కూడా నిర్వహించబడతాయి. శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో మోడల్స్ అమలు, లీడ్ ఫార్మర్ల ఎంపిక, రైతులతో మోడల్స్ వేయించడం, మరియు ఐసీఆర్‌పీల మార్గదర్శక చర్యల ప్రణాళిక రూపొందించబడనుంది.ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డిపిఎం) శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా టీ%-%ఐసీఆర్‌పీలు గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ అమలు చేసి, రైతుల మార్పుకు ప్రధాన కారకులుగా నిలుస్తారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణకు నైపుణ్యం కలిగిన క్యాడర్‌ను తయారు చేయడమే మా లక్ష్యమన్నారు. ఎస్‌హెచ్‌జీలు, వివోలు, ఎమ్ఎస్‌లు వంటి వేదికలను ఉపయోగించి గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి, రైతులకు సంఘాల ద్వారా ఆర్థిక వనరులు అందేటట్లు చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిపిఎం, జిల్లా ఎన్ఎఫ్ఏలు సునంద, రామకృష్ణ, నరేంద్ర, కరీం భాష, డిటిటిలు, టీ%-%ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

# దారిని మింగేసిన కల్వర్టు



కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ వద్ద ప్రహరీ గోడ లేని కల్వర్టు

**నిధులు కాజేసిన అధికారులు**
**ప్రయాణంలో వాహనదారులు ఇబ్బందులు**
**-ఆదమరిస్తే అంతే సంగతులు**
**-రోడ్డు వెడల్పును అధికారులు మరిచారా**

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్):**

కల్వర్టుల నిర్మాణంలో రోడ్లు భవనాల శాఖ ఇష్టారాజ్యంగా వ్యవహరించి 30 అడుగుల రోడ్డును కేవలం 10 అడుగుల రోడ్డు వేసి చేతులు దులిపేసుకున్నారు. 30 అడుగుల రోడ్లను వేసినట్లు రోడ్లు భవనాల శాఖ అధికారులు రికార్డుల్లో ఎక్కించుకున్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా 10 అడుగుల రోడ్లు వేసి అదనంగా 20 అడుగుల రోడ్లు వేయని పక్షంలో వాటి బిల్లులను కాజేశారు. తారు రోడ్డు కిలోమీటర్ మేరకు వేయాలంటే లక్షల్లో డబ్బు ఖర్చవుతుంది. అందులో భాగంగా తారు రోడ్డు వేసే తరుణంలో రోడ్లను చదును చేసి వాటిపైన మట్టిని వేసి చదువు చేసిన తరువాత మీడియం సైజ్ కంకర ను వేయాల్సి ఉంది. అందులో భాగంగా మట్టినికాజేసి, మీడియం సైజ్ కంకర ను కాల్ చేసి వేల కొద్ది రోడ్లు భవనాల శాఖ అధికారులతో కాంట్రాక్టర్లు కుమ్మక్కై సొమ్ము చేసుకున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన రోడ్లు భవనాల శాఖ అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కల్వర్టులు రోడ్లు మింగేస్తున్నప్పటికీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు ప్రయాణంలో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ నగరంలో అధికారుల తీరు మారడం లేదు. దీంతో కల్వర్టులు కొన్ని కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని కల్వర్టులు రోడ్లను మింగేస్తున్నాయి. రాత్రివేళల్లో వాహనదారులు ఆదమరిస్తే వారి ప్రాణాలకే ప్రమాదకరం. ఇలాంటి కల్వర్టులు దాదాపుగా నగరంలో పదుల సంఖ్యలో ఉన్నాయి. వాటిని మార్చే దాఖలాలు రోడ్లు భవనాల శాఖ అధికారులకు లేదు. రోడ్లు భవనాల శాఖ అధికారులతో కుమ్మక్కైన కాంట్రాక్టర్లు లక్షల్లో డబ్బులు దండుకొని లబ్దిత్ పొందుతున్నారు. దీంతో రోడ్లు భవనాల శాఖ కార్యాలయానికి గండిపడుతోంది. కాంట్రాక్టర్ రోడ్డు వెడల్పు విస్తరణను మరిచి, వాటి మొత్తాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా నగరంలో లక్షల కొద్దీ కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుని తమ జేబులను నింపుకుంటున్నారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కాంట్రాక్టు ను అప్పజెప్పినప్పుడు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేయాల్సి ఉంది. అందులో భాగంగా కొన్ని కల్వర్టుల దగ్గర ఖాళీ స్థలాన్ని వదిలేసి మిగతా చోట్ల రోడ్డు విస్తరణను చేపట్టారు. రోడ్డు విస్తరణలో భాగంగా కాంట్రాక్టర్లు వేయవలసిన రోడ్లను నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ కల్వర్టుల దగ్గర పూర్తి రోడ్లను వేయకుండా అలాగే వదిలేశారు. దీంతో కల్వర్టుల దగ్గర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో వాహన ప్రయాణాలకు ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.

## కల్వర్టులకు ప్రహరీ గోడను మరిచారు

దారి ప్రయాణంలో వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే కల్వర్టుల దగ్గర ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీంతో ప్రమాదవశాత్తు ప్రయాణికులు ఆదమరిస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని వాహనదారులు జాగ్రత్తగా తమ వాహనాలను నడపాల్సి ఉంది. అందులో భాగంగా కల్వర్టుల ప్రహరీ గోడలను కాంట్రాక్టర్లు నిర్మించకపోవడంతో వారి నిర్లక్ష్యం ప్రత్యేక ప్రత్యక్ష సాక్షంగా కనబడుతోంది. కాంట్రాక్టర్ కల్వర్టుల ప్రహరి గోడలను నిర్మించకపోవడం ఎంతవరకు సమంజసం. వాహనాలు రాకపోకల సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను దాటుకుని వెళ్లాలంటేనే భయం గుప్పెట్లో ప్రయాణం చేయాల్సి వస్తోంది. ప్రమాదవశాస్తూ ఏదైనా జరిగితే కాంట్రాక్టర్లు బాధ్యత వహిస్తారా..... ఇంత నిర్లక్ష్యంగా కల్వర్టుల ప్రహరీ గోడలను నిర్మించకపోవడంపై కాంట్రాక్టర్లపై రోడ్లు భవనాల శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి నగరంలో ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రయాణం చేయాల్సి వచ్చిందని వాహనదారులు వాపోతున్నారు. కల్వర్టులను నిర్మించాల్సి వచ్చినప్పుడు వాటి అంచనాలను పరిశీలించి, కల్వర్టుల నియమించే సమయంలో కాంట్రాక్టర్లు ఎందుకు ప్రహరీ గోడలను నిర్మించడం లేదో... రోడ్లు భవనాల శాఖ అధికారులు కాంట్రాక్టర్లను ప్రశ్నించాల్సి ఉంది. ఇవేవీ తమకు పట్టనట్లు రోడ్లు భవనాల శాఖ అధికారులు వసూళ్ల పర్వంలో మునిగిపోయారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్లు భవనాల శాఖ అధికారులు అడ్డదారిలో కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేసుకొని సొమ్ము చేసుకున్నప్పటికీ.... ప్రభుత్వం వీరి పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

## నిధులను ముడుపులు పర్వంలో మింగేస్తారా

రోడ్లు భవనాల శాఖ కాంట్రాక్టర్లకు రోడ్ల విస్తరణలో భాగంగా కాంట్రాక్ట్ అప్ప చెప్పినప్పుడు వాటిని తూచా తప్పకుండా నియమ నిబంధనలు పాటించాల్సి ఉంది. రోడ్లు భవనాల శాఖ అందజేసిన నియమ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రోడ్లను నగరంలో నిర్మించారు. ఒక్కో కాంట్రాక్టర్ రోడ్ల విస్తరణలో భాగంగా లక్షల రూపాయలను సొమ్ము చేసుకుని పోగేసుకుంటున్న కూడా రోడ్లు భవనాల శాఖ వసూళ్ల "మత్తు"లో మునిగితేలుతుంది. ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి నగరంలో నెలకొంది. ఏ వన్ కాంట్రాక్టర్ అని చెప్పుకునే కాంట్రాక్టర్లు రోడ్ల విస్తరణలో భాగంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించి రోడ్ల నాణ్యత ప్రమాణాలను పక్కనపెట్టి వారికి ఇష్టం వచ్చినట్లు రోడ్లను వేసి చేతులు దులిపేసుకున్నారు. దీంతో కాంట్రాక్టర్లు లబ్ధి పొందడమే కాక రోడ్ల భవనాల శాఖ ఆదాయానికి గండి కొడుతున్నారు. నంబర్ వన్ అనే ట్యాగ్ ను చూసి శాఖ అప్పనంగా కాంట్రాక్ట్ ను అప్ప చెబుతున్నారు. అయితే ఆ నెంబర్ వన్ కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ను పక్కనపెట్టి తన పంతాన్ని నెగ్గ కొంటున్నారు. తూతూ మంత్రంగా రోడ్లను వేసి అధికంగా సొమ్మును పోగేసుకుంటున్నారు. రోడ్లను పరిశీలించకుండానే రోడ్లు భవనాల శాఖ తూతూ మంత్రంగా వేసిన రోడ్లకు గాను కాంట్రాక్టర్లకు బిల్లులు చేస్తున్నారు.

## నాణ్యత ప్రమాణాలు దేవుడెరుక

నెంబర్ వన్ కాంట్రాక్టర్ అని చెప్పుకునే నాయకులు నాణ్యత ప్రమాణాలను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా రోడ్లను వేసి చేతులు దులిపేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా కూడా రోడ్ల భవనాల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కాలయాపన చేస్తున్న రోడ్లు భవనాల శాఖ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అధికారుల తీరు మారదు, కాంట్రాక్టర్ల వ్యవహార శైలి మారదు. నష్టం జరిగేది రోడ్లు భవనాల శాఖ కే.... అధికారులు తమకేది పట్టనట్లు వ్యవహరిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధిక మొత్తంలో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి నెలకొంది. లక్షలు వెచ్చించి రోడ్లను విస్తరణ చేసినప్పటికీ కొన్ని కల్వర్టులు కృంగిపోయి కూలే ప్రమాదంలో ఉన్నాయి. ప్రమాదవశాత్తు కల్వర్టుల కూలితే వాహన ప్రయాణానికి ఇబ్బంది కావడమే కాక... వాహనదారులు ప్రాణాలు కోల్పోవలసి వస్తుంది. వాహనదాలోల ప్రాణాలు పోకముందే రోడ్లు భవనాల శాఖ అధికారులు కుంగిన కల్వర్టులను నిర్మాణం చేపట్టి వాహనదారుల సుగమనానికి నాంది పలకాల్సి ఉంది. నగరం నడిబొడ్డున కల్వర్టులకు రక్షణ లేని ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో ప్రమాదవశాత్తు వాహనదారులు కాలువలోకి పడి ప్రాణాలు కోల్పోవలసి ఉంది. నగరంలో కుంగిపోయిన కల్వర్టులను, కల్వర్టులు మింగేసిన రోడ్ల నిర్మాణాలను ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ అధికారులు వీటిని దృష్టిలో పెట్టుకుని వెంటనే కల్వర్టుల నిర్మాణాలను చేపట్టాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.



నాలుగవ రోడ్డు ఎక్స్టెన్షన్ నుంచి తపోవనం వెళ్లే దారిలో ప్రహరీ గోడ లేక అధ్వాన్నంగా ఉన్న కల్వర్టు



హౌసింగ్ బోర్డ్ రామ్ నరేష్ ఫంక్షన్ హాల్ కూడలి లో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పక్కన కూలడానికి సిద్ధంగా ఉన్న కల్వర్టు

# మహా వైభవంగా జల హారతి


**- గంగాదేవికి విశేష పూజలు**

**- వీక్షించిన వేలాది మంది భక్తులు**

**మహానంది, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)**

మహానంది క్షేత్రంలో కార్తీక మాసం, మూడవ సోమవారం పురస్కరించుకొని కోనేరు వద్ద రాత్రి జలహారతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు చెండూరి రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజలు చేసి ఫల, తాంబూలాలు సమర్పించారు. పండితులు, అర్చకులు దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇచ్చారు. గంగాదేవికి సౌభాగ్య ద్రవ్యాలను సమర్పించి పూజలను వైభవంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద నిర్వహించిన జల హారతి పూజ కార్యక్రమాలను మహానంది ఆలయానికి వచ్చిన భక్తులు కనులారా తిలకించి ఆనందించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.









# భక్తులతో పోటెత్తిన మహానంది



**- అభిషేక ప్రియుడు మహానందీశ్వరుడు**

**- భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతాలు**

**- ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన సందడి**

**మహానంది, నవంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)**

కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకొని మహానంది ఆలయం భక్త జనంతో కిటకిటలాడింది. రెండు తెలుగు రాష్ట్రాల వారితో పాటు సమీప ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా కనిపించాయి. ఆలయానికి వచ్చిన భక్తులు రుద్రగుండం, బ్రహ్మగుండం, విష్ణుగుండం కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఆర్జిత సేవా టికెట్ల ద్వారా శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ముందు భాగంలో ఉన్న నంది విగ్రహం, రుద్రగుండం కోనేరు వద్ద ఉన్న నంది స్తూపం,



నాగుల కట్ట ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# రేషన్ కార్డు సైట్ రాక ఆఫీస్ చుట్టూ పడి కాపులు



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 10 ( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి అడపాదడపా ఇచ్చి ఇచ్చినటువంటి రేషన్ కార్డు వచ్చినటువంటి లబ్ధిదారుడు శాశ్వతంగా ఉండే కార్డా లేక ఇది ఓన్లీ రేషన్ కు సంబంధించిన కాడేనా అనే ఆలోచనలో ప్రజలు ఉన్నప్పటికీ అదేవిధంగా ఫోటో ఫేస్ లేకుండా నార్మల్ ప్రింట్ అవుట్ కాపీ ఇవ్వడం తోటి ప్రజలకు అంచు దొరకడం లేదు అదే కాకుండా ఒక కుటుంబంలో అన్నదమ్ములునప్పటికీ వేరే వేరే కార్డులకు అప్లికేషన్లు చేసుకోమని చెప్పినప్పటికీ కుటుంబంలో ఇద్దరూ ముగ్గురు ఉంటే ఒకే రేషన్ కార్డు ఉండే ఇప్పుడు ఇంట్లో రెండు మూడు రేషన్ కార్డులకు అప్లికేషన్లు చేయడం జరిగింది కానీ అవి ఇప్పటికీ కూడా అందని దాఖలాలు ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్న ప్రజలు అదేవిధంగా రేషన్ కార్డుకు సంబంధించిన సైట్ స్థానికంగా ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ కు వెళితే సైటు ఓపెన్ కావడం లేదు మేమేం మేమేం చేయలేని పరిస్థితి అని వాళ్ళు చెప్పి పంపించడం జరుగుతుంది దాని తోని ప్రజలు రోజురోజు పనులు వదులుకొని ఆఫీసు చుట్టూ పరిగాపు పడాల్సిన పరిస్తి

## పశు వైద్యశాల స్టాప్ లేకుండా

### ఏడి స్టాప్ సిబ్బంది సంవత్సరం నుంచి ఖాళీగా ఉన్న పోస్టులు




**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)** గత సంవత్సరం నుంచి ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగుపేట పట్టణం లో పశు వైద్యశాల ప్రజల పశువుల ఆరోగ్యాల గురించి అడిగి తెలుసుకోవాలన్న గత సంవత్సరం నుంచి స్థానికంగా ఉండాల్సిన ఏడి అదే ఆఫీసులో ముగ్గురితో స్టాఫ్ ఆఫీసులో ఖాళీగా ఉండడంతో స్థానికంగా ఉన్న అధికారుల దృష్టికి కనబడడం లేదా పశు వైద్యశాల పైన ఇంత నిర్లక్ష్యం మనుషులెంత నో పశువులు అంతా అని అనుకునే మనం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పశువుల ఆసుపత్రి మీద ఎందుకు పోస్టులు భర్తీ చేయలేకపోతున్నారు జహీరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రభాకర్ గారు అప్పుడప్పుడు వచ్చు కుంటూ పోతూ ఉంటాడు కానీ ఆయన వచ్చిన సందర్భంలో ఎలాంటి స్టాపు లేక ఆయన కూడా కొన్ని కొన్ని సందర్భాల్లో రాలేని పరిస్థితి దీనికి పూర్తి నిర్లక్ష్య వైఖరి జిల్లాలో ఉన్నటువంటి పశు కేంద్ర సంగారెడ్డి జిల్లా అధికారులపై పూర్తి బాధ్యత ఉంటుంది ఒక సంవత్సరం నుంచి గవర్నమెంట్ నుంచి ఆసుపత్రిలో ఎవరెవరు ఉన్నారు ఎవరెవరికి జీతభత్యాలు ఇచ్చారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఆర్మీ , సహాయ సహకారాలు ఆర్థికంగా సహకరిద్దామని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**స్థానిక కలెక్టర్ కార్యాలయంలో భారత స్కౌట్ అండ్ గైడ్స్ వారి వారోత్సవాల్లో భాగంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ఆవిష్కరించిన స్టిక్కర్స్ ను పాఠశాల స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు విక్రయించగా వచ్చే డబ్బులను ఆర్మీ, సహాయ సహకారాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందిన వారు పాఠశాల,,ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలో విక్రఇస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాధకిషన్, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఇప్ప రాజేందర్,నాగరాజు,జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల బలోపేతం కోసం శిక్షణ కేంద్రాలు



**మల్లాపూర్ నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్ )**మల్లాపూర్ మండలంలో కనక సోమేశ్వర మండల సమైక్య సమితి సోమవారం రోజున సమావేశం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఇట్టి సమావేశంలో జిల్లా సిఆర్పి శారద మాట్లాడుతూ సంఘాల బలోపేతం సామాజికంగా ఆర్థికంగా సంఘాల బలోపేతానికి శిక్షణ ఇవ్వడం జరిగిందని సెర్ప్ ద్వారా చట్టం ప్రకారం 1995 సహకార చట్టం ప్రకారంగా పద్ధతులు నేర్పించడం నిర్ణయాలు తీసుకోవడం బాధ్యతలు తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదిగేటట్లు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.డి సునీత, డి.పి.యం. నారాయణ , మండల సమైక్య అధ్యక్షురాలు ఆకుల తేజశ్రీ,, సిఆర్పి కళావతి, ఐబీ ఏపియం గంగాధర్ ఐసి ఏపియం శంకర్ , సీనియర్ సిఆర్పిలు, గ్రామ సంఘం అధ్యక్షులు, ఎమ్మెస్ ఓబీ లు,సి సి లు. సిఓయంయస్ ఆకౌంటెంట్ హాజరు కావడం జరిగింది.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు

**కొంటూరు చెరువును సుందరికరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

**మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ**

**ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు**

**పేదలకు సన్న బియ్యంతో కడుపు నింపుతున్నాం**

**, మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**

**రాజ్ పల్లి,మల్కాపూర్ తండా,కోమ్ టూర్ లలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించిన**

**మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**
ఈ సందర్భంగా కో%శీ%టూర్ ఏర్పాటు చేసిన సమావేశములో మాట్లాడుతూ ..రూ 35వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు.
ఇందిరమ్మ ఇళ్ళు, గృహ లక్ష్మి,మహాలక్ష్మి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.
ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు.
మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100% రాయితీ తో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మెదక్ మండలం కోంటూర్ పెద్దచెరువులో 1,84,500 చేప పిల్లలు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత మత్స్య శాఖ అధికారులు మత్స్య సహకార సంఘ సభ్యులతో కలిసి విడుదల చెయ్యడం జరిగింది . అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు.మెదక్ శాసన సభ నియోజకవర్గ పరిదిలోని (546) చెరువు లు కుంటలలో (రూ.200.88) విలువ గల (211.39) లక్షల చేప పిల్లలు సరఫరా చేయబడునని తెలిపారు. ఇందులో భాగంగా (39) పెరినియల్ చెరువులలో (63.28) లక్షల 80-100%ఎఎ% సైజు గల చేపపిల్లలు మరియు (507) సిసనల్ చెరువులలో (148.10) లక్షల 35-40%ఎఎ% సైజు గల చేపపిల్లలు విడుదల చేయబడునన్నారు. అదేవిదముగా జిల్లాలోని (1728) చెరువు లు కుంటలు మరియు పోచారం, హల్దీవాగు ప్రాజెక్టులలో రూ.(488.75) లక్షల విలువగల (550.88) లక్షల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. (82) పెరినియల్ చెరువులలో (132.43) లక్షల 80-100%ఎఎ% సైజు గల చేపపిల్లలు మరియు (1646) సిసనల్ చెరువులలో (418.45) లక్షల 35-40%ఎఎ% సైజు గల చేపపిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలోని (309) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (16,820) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మెదక్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోని (98) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (6762) సభ్యులకు జీవనోపాధి కలుగుట వలన ఎంతో సంతోషిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు తాజా చేపల మాంసము పుష్కలముగా లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం రామకృష్ణ, అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్, డైరెక్టర్ జి దేవేందర్, జి అంజయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు.

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 75 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో భూ భారతి 34,పెన్షన్14 ,ఇందిరమ్మ ఇండ్లు 5,ఇతర 26 దరఖాస్తులు వచ్చాయన్నారు.సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 75 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి



తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా



నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీ ఎస్ జే యూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా డా. పేట భాస్కర్ నియామకం రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం.






**రాయికల్ పట్టణం, నవంబర్ 10,( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల జిల్లా సమావేశంలో పాల్గొన్న టిఎస్జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ సమక్షంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .
జగిత్యాల పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన జగిత్యాల జిల్లా నూతన కమిటీ ఏర్పాటు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులపై నిరంతరం పనిచేసే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జగిత్యాల జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం శుభ సూచకంగా భావిస్తూ జిల్లా నూతన అధ్యక్షులుగా డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జోరిగే శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలకు సమాచారం చేరవేసే విషయంలో చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా సంస్థ ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కూడా జర్నలిస్ట్ గానే పరిగణించాలన్నారు.
అనంతరం జిల్లా అధ్యక్షులు డా . పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని వారి ఆదేశాలతో జిల్లాలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతం దిశగా అహర్నిశలు కష్టపడి సభ్యుల సహకారంతో యూనియన్ అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గంలో ఉపాధక్షులుగా బోనగిరి మల్లారెడ్డి, దీకొండ మురళి, తనుగుల అజయ్, సహాయ కార్యదర్శులుగా గంగాధర్, కొయల్కర్ నరేష్, కోశాధికారిగా దొమ్మటి శశాంక్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మేన శ్రీహరి, ఈసీ మెంబర్లుగా జెంజూరు గంగాధర్, ఆవుల చంద్రశేఖర్ సభ్యులు ప్రభాకర్, రాజేష్, పవన్ కుమార్, మేడిపల్లి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం తెలిపారు.

## రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అభినందనీయం...!


### -లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్

**రాయికల్ పట్టణం, నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ సహకారం అభినందనీయం అని లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు అన్నారు
రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నీటి వినియోగ సౌకర్యార్థం 1000 లీటర్ వాటర్ ట్యాంక్,పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్,డిసి మ్యాకల రమేష్,ఆడెపు రాంప్రసాద్ ల సహకారంతో మూడు బస్తాల అటుకుల బ్యాగులను



పంపిణీ చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు.రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ సేవలను ప్రభుత్వ పాఠశాలల్లో మరింతగా విస్తృతంగా అందించాలన్నారు
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో దయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి దయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,కోశాధికారి బెక్కం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,ఉపాధ్యక్షులు వాసం స్వామి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్ కాటిపెల్లి రాంరెడ్డి,ఆడెపు రాంప్రసాద్,సుదవేణి మురళి,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనిల్,కట్ల నర్సయ్య,పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, మండల విద్యాధికారి రాఘవులు,ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణ పట్ల రాయికల్ మండల రాజకీయ నాయకుల సంతాపం



**రాయికల్ పట్టణం,నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా ప్రజా చైతన్యాన్ని రగిలించిన ప్రముఖ గాయకుడు ప్రజాకవి అందెశ్రీ మరణం విచారకర%శీ% ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. నవంబర్ 10 తెల్లవారుజామున ఒక్కసారి తన ఇంట్లో అందెశ్రీ కుప్పకూలారు. దీంతో వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు అందెశ్రీని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

అందెశ్రీ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్ద%శీ%డి భుమారెడ్డి రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏన్గుమల్లారెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గన్నవరం ప్రభాకర్ పడిగేలా రవీందర్ రెడ్డి మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల రమేష్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి సామల్ల సతీష్ మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషీర్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేటర్ బొద్దుల శివ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యడి మైపాల్ రెడ్డి మూటపెల్లి ఏలేటి రాజేందర్ రెడ్డి రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగిని పెల్లి తిరుపతి గౌడ్ గట్టు లక్ష్మి నర్సయ్య లు సంతాపం తెలిపారు

# మతాలకు అతీతంగా నిరుపేద వధువు వివాహానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం....

### - రాయికల్ జమాతే ఇస్లాం అధ్యక్షుడు మహమ్మద్ షంషేర్



**రాయికల్ పట్టణం, నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణాము పళ్ళికొండ లత అను నిరుపేద మహిళ కూతురు వివాహ నిమిత్తం ఆర్థిక సహాయం జమాతే ఇస్లామీ రాయికల్ శాఖ మాజీద్ కమిటీ ఆధ్వర్యంలో పరమత సహనంతో మానత్వాన్ని చాటుతు కుటుంబానికి పది వెయిలా రూపాయల నగదు అందజేశారు ఇట్టి సందర్భంగా రాయికల్ పట్టణ జమాతే ఇస్లామీ అధ్యక్షులు షంషీర్ మాట్లాడుతు మతము అనేది మనసుకి సంబంధించినది కులము మతము అని కాకుండా ఎవరికైనా సహాయం చేసిన వారే గొప్పవారు అందుకే మతాలకతీతంగా మనం భారతీయులమని మన సంస్కృతి ప్రపంచానికి తెలూసునాని ఆయన అన్నారు మాజీద్ కమిటీ అధ్యక్షులు సోహెల్ లు మాట్లాడుతు మనషులు అందరు ఒక్కటే కష్టాలలో ఉన్నప్పుడు మానవత్వంతో సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చామని అని అన్నారు ఈ కార్యక్రమంలో నయీమ్, ఇంద్ర ప్రబా పత్రికా ప్రతినిధి సయ్యద్ రసూల్ భాయ్, మసూద్ ,ఇంత్యాజ్ ,అఖిల్ తదితరులు పాల్గోన్నారు

# బండి సంజయ్ పంపిన చెక్కును అడిషనల్ కలెక్టర్ కు అందజేసిన బిజెపి నాయకులు



**కోరుట్ల, నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు పూర్తిగా తానే కడతానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఇటీవల ప్రకటించగా, సోమవారం ఆయన వేతనం నుండి పంపించిన చెక్కును బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, బిజెపి కిసాన్ జగిత్యాల మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మేడిపెల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ లు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ కు అందజేశారు.

# కథలాపూర్ లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు జన్మదిన వేడుకలు



**కోరుట్ల, నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కోరుట్ల మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జన్మదిన సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు కథలాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, మాజీ ఎంపీటీసీ మామిడి పెల్లి రవి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సబ్బని గంగు, రాయికంటి శేఖర్, నల్ల గంగారెడ్డి, బత్తుల నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి

### పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్






**కోరుట్ల టౌన్, నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ సాయి జీనియస్ హై స్కూల్ లో సోమవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025) నిర్వహించారు. విద్యార్థులు సైన్స్, సోషల్, లాంగ్వేజ్ విభాగాల్లో సృజనాత్మక మోడళ్లను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ,ఆవిష్కరణా తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని చౌకి రమేష్ తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకుల ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి

### ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక





**రాయికల్ పట్టణం,నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జగిత్యాల జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి జె సాయి ఆగస్త్యాన్ రావు పాల్గొని 200 మీటర్స్ రన్నింగ్ లో రెండవ స్థానంలో నిలిచి ఈ విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎంపిక అయ్యాడుఈ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు ప్రిన్సిపల్ జే వేణుగోపాల్ రావు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# టీజిఎస్ ఆర్టీసీ శబరిమల యాత్ర బస్ సౌకర్యంను వినియోగించుకోవాలి

### -కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్




**కోరుట్ల టౌన్, నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణ అయ్యప్ప గురుస్వామి టేకుల నరేష్ తన బృందంతో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు. కోరుట్ల డిపో మేనేజర్ గురుస్వామి ఆయన బృందమును గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు..వారు టీ.జి.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో వారి సేవలు చాలా అద్భుతమని, డ్రైవర్లు కూడా చాలా మెరుగైన వారిని, మంచి నాణ్యమైన బస్సును అందిస్తారని తెలిపారు. శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖవంతంగా ఉందని, ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామని, అందుకే ఈ సంవత్సరం కూడా టీజిఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల యాత్రకు బుక్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ... టీజీఎస్ఆర్టిసి 30 మంది ప్రయాణికులు ఉంటే పుణ్యక్షేత్రాల సందర్శనకు, పెళ్లిళ్లకు, విహారయాత్రలకు బస్ లను వారి వద్దకే పంపిస్తామని, కావున అద్దెకు బస్ లను తీసుకోవాలని కోరారు. శబరిమల యాత్రలకు కూడా బస్ లను బుక్ చేసుకోవాలని మీకు సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తామని మరిన్ని వివరాలకై డిపో మేనేజర్ 9959225928, ఎస్టీఐ 7382848451, బస్ పాస్ ఇంచార్జి రమేష్ 9963961503, మెకానిక్ పండిట్ లక్ష్మీనారాయణ - 9440485576 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుల నరేష్ గురు స్వామి, చంద్రప్రకాష్ స్వామి, నవీన్ స్వామి, పూర్ణచందర్ స్వాములు, ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, అకౌంట్స్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు, ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష్మయ్య, సెక్యూరిటీ హెడ్ గార్డ్ సాగర్, బస్ పాస్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

# అనారోగ్య మహిళకు 02 లక్షల 75 వేల ఎల్ఓసి మంజూరు

### కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు

**కోరుట్ల, నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణానికి చెందిన నామతాబాద్ పుష్ప అనే మహిళ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులకు తెలియజేయగా వారు ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్ళారు. తక్షణమే స్పందించిన ఆది శ్రీనివాస్ నిమ్స్ హాస్పటల్ లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి, ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 02 లక్షల 75 వేల రూపాయల ఎల్ఓసిని వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



...MULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad
Ph.No. 040-2345040...
Fax No. 040-234599...

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12149/CMRF-LOC/2025, Dated:10-11-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:10-11-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Nyamthabad Pushpa, S/O Rajeshwar, h.no.3-6-101, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,75,000/-(Rupees Two Lakh Seventy Five Thousand Only) to undergo PPI DDDR.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Nyamthabad Pushpa,
S/O Rajeshwar,
h.no.3-6-101, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

### రాయికల్ ఉర్దూ మీడియం పాఠశాలలో

# బాల్యవివాహాలు లేని భారతదేశమే లక్ష్యం.

### -సఖి కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి




**రాయికల్ పట్టణం, నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాల్యవివాహాలు లేని భారతదేశమే లక్ష్యంగా అందరం కృషి చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరారు.బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాంలో భాగంగా, జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు బాలికలు ఉర్దూ మీడియంలలో పిల్లలందరికీ బాల్య వివాహాలపై రద్దు గురించి సోమవారం అవగాహన కల్పించారుసఖి కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ . బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులు భవిష్యత్తులో వారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, కుటుంబ వ్యవస్థలో బాలికలకు కలిగే ఇబ్బందుల పై వారికి అవగాహన కల్పించారు అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయిల వివాహ వయస్సు 21 సంవత్సరాలు ఉండాలని లేనిపక్షంలో ఆ పెళ్ళికి హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్షకు అర్హులని రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా కూడా విధించడం జరుగుతుందని వారికి వివరించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ సమాజంలో బాలికలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్స్ కాల్ చేసి వాళ్ళ సమస్య పరిష్కరించుకోవాలని మాట్లాడడం జరిగింది చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్1930 దివ్యాంగులం మరియు వయోవృద్ధులు టోల్ ఫ్రీ నెంబర్స్ కూడా వారికి వివరించడం జరిగింది. ఎంఈఓ రాఘవులు పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఏపీఎం నరహరి , స్కూల్స్ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఎ.పద్మ చెరుకు మహేశ్వర శర్మ జి తరంగిణి పి.రమేష్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, మెంబర్స్,అంగన్వాడి టీచర్స్, బాల బాలికలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మయన్మార్లో చిక్కుకున్న రాయికల్ యువకులను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విమానంలో భారత్ కు.

**రాయికల్ పట్టణం,నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గల్ఫ్ దేశాల మోజుతో యూరప్ దేశాలలో ఆర్థికంగా సంపాదించవచ్చని యువత తప్పుదోవ తో మయన్మార్ లోసైబర్ నేరగాళ్ల శిబిరాలు బంధించబడ్డ భారతీయులలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన ఇద్దరు యువకులు స్వదేశానికి చేరుకున్నారు కేంద్ర ప్రభుత్వం చొరవతో మోసరపు రాజు గణేష్ చంద్ర భారత వైమానిక దళం ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీలోకి చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు రాయికల్ పట్టనానికి చెందిన మోసారాపు రాజు సుమారు నాలుగు నెలల క్రితం ఉద్యోగం పేరుతో మయన్మార్ వెళ్లారు మొదట పని బాగానే ఉందని తెలిపిన తర్వాత సైబర్ నేరగాళ్లు తమ వద్ద బలవంతంగా పనిచేయుచుకుంటున్నారని ఫోన్ లో తన భార్య తెలిపారు తమను బందీలుగా ఉంచుకొని నాలుగు లక్షల రూపాయలు ఇస్తేనే భారత్ పంపిస్తామని బెదిరించారాని వారు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ విషయమై ప్రభుత్వ అధికారులకు మేము తెలుపమని వారు చెప్పారు ఆ తర్వాత నుంచి వారితో సంబంధాలు తెగిపోయాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు రాయికల్ పట్టణంలోని భరతమాత కూడలి ప్రాంతానికి చెందిన గణేష్ చంద్ర కూడా మంచి ఉద్యోగం ఇస్తామని చెప్తే మయన్మార్ వెళ్లారు బంధించి చిత్రహింసలకు గురి చేశారని సమాచారం ఈ విషయం



తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వ జోక్యంతో మయన్మార్లు చిక్కుకున్న మొత్తం 270 మంది భారతీయులను రక్షించి ప్రత్యేక విమానంలో



స్వదేశానికి తీసుకొచ్చారు వాళ్లలో తెలుగు రాష్ట్రాలు చెందినవారు 23 మంది కాగా ఇందులో రాయికల్ పట్టణానికి చెందిన ఈ ఇద్దరు యువకులు ఉండటం స్థానికులు ఇద్దరువున్నారని వారిని సురక్షితంగా భారత్ తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం విదేశాంగ మంత్రిత్వ శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు

# ఆలూరు ముదిరాజులను మత్స్యశాఖ సంఘాలలో చేర్చుకోవాలి

## -ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు .ఆలూరు ముదిరాజుల వినతి పత్రం

**రాయికల్ పట్టణం,నవంబర్ 10, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో గల కొత్త చెరువులో చేపలు పెంచుకొనుటకు మత్స్య పారిశ్రామిక ముదిరాజ్ సహకార సంఘం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను కోరారు రాయికల్ మండలం ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో 100కు పైగా మచ్చ చేపల వృత్తిపై ఆధారపడి ఉపాధి పందే ముదిరాజ్ కుటుంబాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు అధికారంలో అప్పుడు అధికారులు ఒక ఊరిలో కాంగ్రెస్ పార్టీ కులవృత్తులను ప్రోత్సహించు చట్టాలు భాగంగా ప్రత్యేకంగా మత్స్యకారుల గంగపుత్రులకు ముదిరాజ్ ముదిరాజ్ కులస్తులకు వారికే అధికారం ఉండే విధంగా వేలం పద్ధతి లేకుండా సహకార సంఘాల ద్వారా ఏ గ్రామ పరిధిలో ఉన్న చెరువులకు కుంటలపైన ఆ గ్రామ పరిధిలో గల మత్స్యశాఖ సంఘం కు మాత్రమే చేపలు పెంచుకోవడం అవకాశాలు ఉండే విధంగా ఉండే విధంగా ఆ గ్రామ పరిధిలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మాత్రమే అధికారం అవకాశాలు కల్పించే విధంగా చట్టాలు పొందు పరిచిన విషయం తెలిసింది ఈ పరిస్థితులను రాయికల్ మండల ఆలూరు గ్రామ పరిధిలో గల మత్స్యకారులకు ముదిరాజ్ కులస్తులకు సహకార సంఘం ఏర్పాటు చేయడం నిబంధనలను అనుకూలంగా గ్రామ సభ తీర్మానం చేయవలసిన ఆవశ్యకత ఉండగా గ్రామస్తులు వచ్చే సహకార సంఘం ఏర్పాటు నుండి కల్పించబడును రాయితీలు చేపనారు ఫిష్సీడ్ కల్పన మరియు ప్రమాద



బీమా సౌకర్యాలతో పాటు ఉదా సౌకర్యాలు షిప్పింగ్ ఫిషింగ్ చేపల విక్రయానికి సంబంధిత వాహనాలు ఏమి కూడా సౌకర్య పొందలేకపోతున్నాం జిల్లా కలెక్టర్ వాస్తవాలను తెలుసుకోవటం రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు అనుకూలంగా కోపరేటివ్ సొసైటీ ఏర్పాటుకు ప్రతిపాదన నివేదించి మత్స్య పరిషత్ సహకార సంఘం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు ఇచ్చినా వినతిపత్రం కోరారు జగిత్యాల జిల్లారాయికల్ మండలము ఆలూరు గ్రామంలోని కొత్తచెరువు సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు జగిత్యాల క్యాంపు కార్యాలయంలో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్క వినతిపత్రం సమర్పించారుఏ ఒక్క కులానికి సొసైటీ కి చెరువు ఇచ్చేట్టు తీర్మానించలేదు కావున సమస్య పరిష్కరించాలని వారు కోరారు స్పందించ్చి జిల్లా కలెక్టర్ మత్సాశాక అధికారుల దృష్టికి తీసుకువెల్తా నని పేర్కొన్నారు

# కూడలి సంగమేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం, నందిగామ మండలం, దాములూరు గ్రామంలోని కూడలి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో కొత్త పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెంరఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.
దేవస్థానం నూతన చైర్మన్‌గా గింజపల్లి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. అలాగే ధర్మకర్తలుగా దివి రోజారాణి, చింతపల్లి శివరామ కృష్ణ, పల్లికంటి సంధ్య, దేవభక్తుని కమల, నాగులవంచ లక్ష్మి, వడ్డేబోయిన నరసింహా రావు, కందుల రాజేశ్వరి, గుడిదే మంగపతి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పెద్దలు, దేవాలయాలు మన సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకలని, వాటి అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దేవస్థానాల సంరక్షణ, అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదలకుప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతోందని తెలిపారు. కొత్త పాలక మండలి సమిష్టిగా దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం అవసరమైన సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదల ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తాహసిల్దారి కి వినతి పత్రం అందజేసిన సిపిఐ పార్టీ

## - సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ





**గుత్తి నవంబర్ 10( రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ అధ్యక్షతన ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని గుత్తి ఆర్ అండ్ బి బంగ్లా నుండి గాంధీ చౌక్ ఎన్టీఆర్ సర్కిల్ తాహసిల్దారి ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది గత తొమ్మిది నెలల నుండి మున్సిపాలిటీ కమిషనర్ కి అప్లికేషన్ ఇవ్వడం జరిగింది అవన్నీ కూడా ఆన్లైన్లో అప్లై చేయడం జరిగింది దగ్గర దగ్గర వెయ్యి మందికి పైగా ఆన్లైన్లో పొందుపరచడం జరిగింది. ఇవన్నీ లిస్ట్ కూడా మరి తాహసిల్దారి ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించి ఆన్లైన్ అప్లికేషన్లు అన్నీ కూడా తహసిల్దారి కి అందజేయడం జరిగింది చెన్నేపల్లి సమీపానగల సర్వే నంబర్ 122 సి 35 ఎకరాల విస్తీర్ణ గల ఈ భూమిలో పేదలకు పట్టాలీలని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో 20 రోజులు టైం పెట్టి ఆ భూమిని ఆ భూమిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జెండాలు పాతి ఆక్రమిస్తామని చెప్పి తాహసిల్దారి కి చెప్పడం జరిగినది మెమొరండమ్ము కూడా సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ అధ్యక్షతన మండల కార్యదర్శి జి రామదాసు సిపిఐ నాయకులు రమేష్ మండల సహాయ కార్యదర్శి నరసింహయ్య వెంకట్ రాముడు పట్టణ సహాయ కార్యదర్శి నజీర్ మహమ్మదా ఆటో వర్కర్స్ నాయకులు ఆర్బి రామంజి రజాక్ సురేష్ మహమ్మద్ శివ సీనియర్ నాయకులు డానియల్ రామకృష్ణ గోపాల్ తదిరులు పాల్గొనడం జరిగింది

# స్కూల్ సమస్యలు పరిష్కరించండి



**ఎమ్మిగనూరు, నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాధర్బార్ లో, బనవాసిలోని ఏపీఆర్ఎస్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణంలో అకాల వర్షానికి కూలిపోయిన చెట్లను తొలగించే సమస్యను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎస్. మహబూబ్ పాషా, మీఓ ఆంజనేయులు, వైస్ చైర్మన్ అంబేద్కర్, ప్రసాద్ తదితరులు తాసిల్దార్ శేషఫణి దృష్టికి తీసుకువచ్చారు.అటవీ అధికారుల స్పందన లేకపోవడంతో తాసిల్దార్ ను కలిసి వినతిపత్రం అందించారు.

# కవి కోకిల అస్తమయం భారతావనికి తీరని లోటు

## లోక్ నాయక్ అందెశ్రీ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్

**ఎమ్మిగనూరు, నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
ఒక అనాధ గోడ్ల కాపరిగా పనిచేసిన వ్యక్తి చదువు లేకపోయినా తన భావాలతో కవిగా మారి దేశ ప్రజల మన్నన పొందుతూ దేశ ప్రగతి ఆశిస్తూ ఎన్నో గేయాలు రాస్తూ తెలుగు ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్న అందేశ్రీ మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని బిఎస్-ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ అన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలన్నారు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఆయన రచించిన గేయ రచన మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, మచ్చుకైనా లేదు చూడు మానవత్వం ఉన్నవాడు, నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు యాడ ఉన్నాడో కానీ కంటికి కనరాడుఅనే గేయం ప్రపంచం కనుమరుగయ్యేంతవరకు ఉంటుందన్నారు, ఇటువంటి సమాజ హితం కోరే మహానుభావులను కోల్పోవడం భారతదేశానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ మాటలు హృదయాలను ప్రేరేపిస్తూనే ఉంటాయి



ఆయన కవిత్వం నాకు ఓదార్పునిచ్చింది.మరియు బలాన్నిచ్చింది మీరు ఇచ్చిన గేయ రచనలు దేశం పంచుకున్నందుకు మీకు శతకోటి ధన్యవాదాలు
మీరు లేకపోవచ్చు కానీ మీ మాటలు మనుగడ సాగిస్తూ రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తామని అన్నారు.

# మంత్రులను ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 10**
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యలపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా తుపాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి, ప్రజలకు అండగా నిలిచిన మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అందరి సమష్టి కృషితోనే పెను నష్టాన్ని నివారించగలిగామని ఆయన ప్రశంసించారు.మొంథా తుపాను సమయంలో ప్రతి మంత్రి తమకు కేటాయించిన ప్రాంతాల్లోనే ఉండి, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించడం వల్ల ప్రజలకు వేగంగా సేవలు అందాయని సీఎం పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక కార్యక్రమాలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు. ఈ సమష్టి కృషే మంచి ఫలితాలను ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు.అదే సమయంలో టెక్నాలజీ వినియోగంపై కూడా చంద్రబాబు మాట్లాడారు. ఆర్టీజీ (రియల్-టైమ్ గవర్నెన్స్) సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని వివరించారు. మంత్రులు, అధికారులు ఒక బృందంగా (టీం స్పిరిట్‌తో) పనిచేయడం తాను ప్రత్యక్షంగా గమనించానని, వారి కష్టానికి అభినందనలు అని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
అమరావతి, వెలగపూడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఈ రోజు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో పార్టీ కార్యక్ర మాలు, జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై



చర్చించినట్లు సమాచారం.సామినేని ఉదయభాను పవన్ కళ్యాణ్ కు జనసేన కార్యకర్తల అభిప్రాయాలు, స్థానిక ప్రజల ఆకాంక్షలు వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ బలపరిచే చర్యలు కొనసాగించాలని సూచించారు.సచివాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో ఎన్టీఆర్ జిల్లా జనసేన నేతలు కూడా పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన





**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 10 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు ఏ కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లిలో హరినాథరెడ్డి ఇంట్లో జరిగిన వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీనాథరెడ్డి మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు దుర్గ సముద్రంలో మృతుడు గోవిందప్ప కుటుంబాన్ని పరామర్శించి అదే గ్రామంలోని బెడ్ రెస్ట్ లో ఉన్న పార్టీ కార్యకర్త శంకరప్పను పరామర్శించాడు వీరితోపాటు చిట్టిరెడ్డిపల్లి చౌడేపల్లి పుదిపట్ల చింతమాకులపల్లి పెద్ద ఎల్లకుంట్ల వెంగళపల్లి దిగుపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి కార్యకర్తలకు ఓదార్పును అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, జెడ్పీటీసీ దామోదర్ రాజు, అనే ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**ప్రసిద్ధ కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ రాజగోపాల్ తాతయ్య ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గింజుపల్లి శ్రీనివాసరావు కు మరియు పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేవస్థాన అభివృద్ధికి అందరి సహకారం తో కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.





# రెయిన్బో పాఠశాలను సీజ్ చేయాలి

## -కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు

**ఎమ్మిగనూరు, నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
నందవరం మండలం లో ఉన్న రెయిన్బో పాఠశాల ను సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది , ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు జిల్లా కలెక్టర్ సిరి గారికి వినతిపత్రం ని అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్నటువంటి రైన్బో పాఠశాలకు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేవని, ముఖ్యంగా పాఠశాల మీద నుండి విద్యుత్ తీగల వెళ్లడం జరిగింది పాఠశాల రేకుల షెడ్లు లో నడపడం వలనా ఆ రేకుల షెడ్లకు విద్యుత్ తీగల కేవలం రెండు అడుగు



దూరం మాత్రం ఉందని వర్షాలు గాని ఈదురు గాలులు వస్తే ఆ విద్యుత్ తీగలు రేకుల షెడ్లు తాకే అవకాశం ఉందని దాని వల్ల పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులను ఇరుకు గదులలో రేకులు షెడ్లు కింద కూర్చోబెట్టడం జరుగుతుంది అని అదేవిదంగా పాఠశాలలో 400 మంది విద్యార్థుల కోసం కేవలం నాలుగు మరుగుదొడ్లు మాత్రం ఉన్నాయని. పాఠశాలలో బస్సులకి ఫిట్నెస్ లేవని అలాగే ఆటోలో వ్యాన్లలో విద్యార్థుల ను తరలిస్తారని అదేవిధంగా సరైన వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులు నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది.ఈ విషయంపై గతంలో విద్యాధికారులకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు అన్నారు. అనంతరం కలెక్టర్ గారు దానికి సానుకూలంగా స్పందించి డీఈవో గారికి మరియు విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# సమస్యల నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 24వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి వార్డులో తిరుగుతూ ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా వినతులను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

**నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం



కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గ చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు.ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

# ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

## 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం

## హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్

## పలువురు ఉగ్రవాదుల అరెస్ట్..వారిలో నలుగురు డాక్టర్లు

న్యూఢిల్లీ, **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్‌వత్–ఉల్–హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం..అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన



నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే–47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనగర్‌లో అక్టోబర్ 27న
జైష్–ఎ–మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు మద్దతుగా పలు పోస్టర్లు వెలిశాయి. వీటిని కశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ వేసినట్టు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు పసిగట్టారు. సదరు వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్ సహరాన్‌పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అతణ్ని గతవారం అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గతేడాది అక్టోబర్ ముందువరకూ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వర్తించాడని, అక్కడ అతని లాకర్‌ను తనిఖీ చేయగా ఒక రైఫిల్ దొరికిందని తెలిపారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారమే ఫరిదాబాద్‌లో ఈ రికవరీ జరిగినట్టు వెల్లడించారు. నిందితుడు రాథర్ చెప్పిన ప్రకారం.. ముజామ్మిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద కూడా పేలుడు పదార్థాలు, ఆయుధ సామాగ్రి నిల్వ ఉన్నట్టు తేలింది. దీంతో పుల్వామాకు చెందిన షకీల్‌నూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు ఫరిదాబాద్‌లోని ఆల్–ఫలాహ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఓ మహిళా వైద్యురాలి కారులో ఒక రైఫిల్, పిస్టల్ బయటపడ్డాయి. ఆమె మందుగుండు సామాగ్రిని నిల్వచేసేందుకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారులు.. ఆమెపై విచారణ చేపట్టారు.

# జడ్జీలపై ఆరోపణల ట్రెండ్..

## సహించబోం: సీజేఐ గవాయ్ అసహనం

న్యూఢిల్లీ,**నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**




తమకు అనుకూలంగా తీర్పులు రానప్పుడు న్యాయమూర్తులపై తీవ్రమైన, నిరాధార ఆరోపణలు చేసే ధోరణి పెరిగిపోవడంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి పద్ధతులను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎన్. పెద్ది రాజు అనే వ్యక్తిపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా సీజేఐ సోమవారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్యపై పెద్ది రాజు తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. అయితే, పిటిషనర్ పెద్ది రాజు చెప్పిన క్షమాపణను సదరు న్యాయమూర్తి అంగీకరించారని సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే కోర్టుకు తెలిపారు. దీంతో ధర్మాసనం ఈ కేసును మూసివేసింది. అయినప్పటికీ, ఈ ధోరణిపై సీజేఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."న్యాయస్థానానికి సేవకులుగా ఉండే న్యాయవాదులకు కోర్టు పట్ల ఒక బాధ్యత ఉంటుంది. శిక్షించడంలో కాదు, క్షమాపణ చెప్పినప్పుడు క్షమించడంలోనే చట్టం యొక్క గొప్పతనం ఉంటుంది. ఆరోపణలు ఎదుర్కొన్న హైకోర్టు న్యాయమూర్తే క్షమాపణను అంగీకరించారు కాబట్టి మేము ఈ కేసును ముందుకు తీసుకెళ్లడం లేదు. అయితే, న్యాయమూర్తులపై ఆరోపణలు చేసే పిటిషన్లపై సంతకాలు చేసే ముందు న్యాయవాదులు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ/ఎస్టీ చట్టం కేసులో హైకోర్టు ఉపశమనం కల్పించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ పెద్ది రాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన బదిలీ పిటిషన్‌లో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పక్షపాతంతో వ్యవహరించారని, అనుచితంగా ప్రవర్తించారని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై జులైలో తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు, పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు నిరాకరించి.. రాజు, అతని న్యాయవాదులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది.
ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్న సీజేఐ గవాయ్, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

# ఏపీలోని ప్రభుత్వ ఆసుపత్రులకు కొత్త వైద్యులు..

## 227 మంది స్పెషలిస్టులకు పోస్టింగ్‌లు

**అమరావతి,నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యుల కొరతను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పీజీ విద్యను పూర్తి చేసుకున్న 227 మంది వైద్యులకు రాష్ట్రవ్యాప్తంగా 142 సెకండరీ ఆసుపత్రులలో పోస్టింగ్‌లు ఇచ్చినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.ఇన్‌సర్వీస్ కోటాలో 12 వేర్వేరు విభాగాల్లో పీజీ పూర్తి చేసిన ఈ వైద్యులను కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు మంత్రి వివరించారు. వీరిలో 33 ఏరియా ఆసుపత్రులలో 60 మంది, ఏడు జిల్లా ఆసుపత్రులలో 10 మంది, రెండు ఎంసీహెచ్ ఆసుపత్రులలో ఇద్దరు స్పెషలిస్టులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. అత్యధికంగా గూడూరు ఏరియా ఆసుపత్రికి నలుగురు స్పెషలిస్టులను కేటాయించారు. వీరిలో చిన్నపిల్లల వైద్యుడు, రేడియాలజిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, పాథాలజిస్ట్ ఉన్నారు.నియమితులైన 227 మందిలో గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల్లో 35 మంది చొప్పున, జనరల్ సర్జరీలో 30 మంది, మత్తు వైద్యులు 26 మంది, చిన్నపిల్లల వైద్య నిపుణులు 25 మంది, ఎముకల వైద్యులు 18 మంది, రేడియాలజిస్టులు 17 మంది, కంటి, ఈఎన్‌టీ వైద్య నిపుణులు కూడా ఉన్నారు. 2022–23లో ఇన్‌సర్వీస్ కోటాలో పీజీ కోర్సుల్లో చేరిన 257 మంది పీహెచ్‌సీ వైద్యులు ఇటీవల తమ కోర్సులు పూర్తి చేశారు. వారిలో 227 మందిని సెకండరీ ఆసుపత్రులలో నియమించగా, ఖాళీలు లేకపోవడంతో మిగిలిన 30 మందికి డీఎంఈ పరిధిలోని ఆసుపత్రులలో ట్యూటర్లుగా అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు.ఈ నియామకాలతో పాటు త్వరలోనే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు 155 మంది, 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరో 155 మంది స్పెషలిస్ట్ వైద్యులు విధుల్లో చేరతారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పోస్టింగ్‌లకు సంబంధించిన పూర్తి వివరాలను సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా. పద్మావతి మంత్రికి వివరించారు.

# అందుబాటులోకి కొత్త ఆధార్ యాప్...

న్యూఢిల్లీ, **నవంబర్, 10,(రిపబ్లిక్ న్యూస్)**
భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆధార్ వినియోగదారుల కోసం మరో కొత్త మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్‌ఫోన్‌లోనే ఆధార్ వివరాలను సురక్షితంగా భద్రపరచుకోవడంతో పాటు, అవసరమైన సమాచారాన్ని సులభంగా పంచుకునేందుకు ఈ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్లు యూఐడీఏఐ తెలిపింది. ఈ కొత్త యాప్‌తో ఇకపై భౌతికంగా ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదని, ఇది పూర్తిస్థాయి పేపర్‌లెస్ అనుభవాన్ని అందిస్తుందని పేర్కొంది.ఈ యాప్‌లో పలు ఆకర్షణీయమైన ఫీచర్లను పొందుపరిచారు. ముఖ్యంగా, ఒకే డివైజ్‌లో కుటుంబ సభ్యులందరి ఆధార్ వివరాలను కూడా భద్రపరచుకునే వెసులుబాటు కల్పించారు. వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫేస్ అథెంటికేషన్ ద్వారా లాగిన్ అయ్యే సౌకర్యం కల్పించారు. మన ఆధార్ వివరాలను




ఇతరులతో పంచుకోవాల్సి వచ్చినప్పుడు, కేవలం అవసరమైన సమాచారాన్ని మాత్రమే (సెలెక్టివ్ షేరింగ్) పంపే అవకాశం కూడా ఉంది. బయోమెట్రిక్ వివరాలను లాక్ లేదా అన్‌లాక్ చేసుకునే ఆప్షన్, ఆధార్ కార్డు చివరిసారిగా ఎక్కడ ఉపయోగించారో తెలుసుకునే హిస్టరీని చెక్ చేసుకునే సౌకర్యం కూడా ఇందులో ఉన్నాయి.అయితే, ప్రస్తుతం వాడుకలో ఉన్న 'ఎం–ఆధార్' యాప్‌కు ఇది ప్రత్యామ్నాయం కాదని యూఐడీఏఐ స్పష్టం చేసింది. ఎం–ఆధార్‌లో లభించే డిజిటల్ కార్డు డౌన్‌లోడ్, పీవీసీ కార్డు ఆర్డర్, మొబైల్/ఈ–మెయిల్ వెరిఫికేషన్ వంటి సేవలు ఈ కొత్త యాప్‌లో ఉండవు. కేవలం ఆధార్ డేటాను సురక్షితంగా నిల్వ చేయడం, షేర్ చేయడం కోసమే దీనిని తీసుకొచ్చారు.
ఆండ్రాయిడ్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఫోన్ యూజర్లు యాపిల్ యాప్ స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యాప్‌ను ఇన్‌స్టాల్ చేశాక, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, ఓటీపీ, ఫేస్ అథెంటికేషన్ పూర్తి చేయాలి. అనంతరం, భద్రత కోసం ఒక పిన్ నంబర్‌ను సెట్ చేసుకుని యాప్‌ను ఉపయోగించడం ప్రారంభించవచ్చు. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సేవలు మరింత సులభంగా, సురక్షితంగా మారతాయని అధికారులు భావిస్తున్నారు.